www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శనివారం 08 మార్చి 2025
సంపుటి :06 సంచిక : 278 , పేజీలు : 12 వెల:రూ.5/-






# మంత్రి వెంకట్ రెడ్డి ని కలిసిన రాష్ట్ర విద్యా కమీషన్ చైర్మన్ బృందం



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 7:**
రాష్ట్ర ప్రభుత్వ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి మరియు విద్యా కమిషన్ సభ్యులు శుక్ర వారం నాడు రాష్ట్ర మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని కలిసి రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతం కోసం రూపొందించిన నివేదికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వెంకట్ రెడ్డి తో జరిగిన సమావేశంలో వారు నూతనంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లతో పాటూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పైన వారు అధ్యాయం చేసిన తీరును విపులంగా వివరించారు. రాష్ట్రంలో విద్యా ప్రామాణాల పెంపు, మరియు ఇతర సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారికి మంత్రి వెంకట్ రెడ్డి హామీ ఇచ్చారు, మంత్రి వెంకట్ రెడ్డి తో జరిగిన సమావేశంలో విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ తో పాటుగా కమీషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గనుల భద్రత డైరెక్టొరేట్ (సౌత్ సెంట్రల్ జోన్) ఆధ్వర్యంలో సిలికోసిస్ నిర్ధారణ కోసం వైద్య శిబిరం

**హైదరాబాద్ వెలుతురు మార్చి 07:**



కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖకు చెందిన గనుల భద్రత డైరెక్టొరేట్ జనరల్ సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ పరిధిలో ఉన్న వ్యవస్థీకృతం కాని చిన్న చిన్న గనుల్లో పనిచేస్తున్న కార్మికుల కోసం ముందస్తుగా సిలికోసిస్ ను గుర్తించడానికి సనత్ నగర్ లోని ఈఎస్ఐ ఆసుపత్రిలో మార్చి 5 నుంచి 7 వరకు సిలికోసిస్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. దాదాపు 155 మంది కార్మికులకు పరీక్షలు నిర్వహించారు. రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి జిల్లాలకు చెందిన కార్మికులు ఈ సిలికోసిస్ నిర్ధారణ వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈఎస్ఐకి చెందిన శ్వాసకోశ వ్యాధుల విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ కె. సురేందర్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ (రేడియోలజీ) డాక్టర్ జె. సునీత్, ఎస్సీసీఎల్ కు చెందిన డాక్టర్ పి. రమేశ్ బాబు కార్మికులకు సిలికోసిస్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈఎస్ఐ (కమ్యూనిటీ మెడిసిన్) ప్రొఫెసర్, విభాగాధిపతి డాక్టర్ టి.దేవీదాస్, గనుల భద్రత డైరెక్టొరేట్ జనరల్ సమన్వయంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. గనుల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రమాద రహిత, ప్రమాద రహిత పరిస్థితుల కల్పన, కార్మికుల సంక్షేమం డీజీఎంఎస్ లక్ష్యం. ఈ లక్ష్య సాధనకు కృషి చేద్దాం.

# ఇన్ స్పైర్ రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైన 50 మంది బీసీ గురుకుల విద్యార్థులు

- విద్యార్థులను అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్, కార్యదర్శి సైదులు



**హైదరాబాద్ వెలుతురు మార్చి 07:**
శుక్రవారం రోజున విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీసే ఇన్ స్పైర్ రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైన 50 మంది బీసీ గురుకుల విద్యార్థులను బీసీ సంక్షేమ మరియు రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు అభినందించారు. ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న పది నుంచి 15 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో 50 మంది బీసీ గురుకుల విద్యారులు ఎంపిక కావడం అభినందనీయమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. విద్యార్థులు తమ తెలివితేటలతో ఎన్నో కొత్త ఆవిష్కరణలు చేస్తున్నారని, వారి లోని ప్రతిభను గుర్తించి ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ వారిని ఇన్ స్పైర్ లాంటి పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించాని ఆయన సూచించారు. ఇన్ స్పైర్ రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైనా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్ లో పదివేల రూపాయలు జమ అవుతాయని, ఈ డబ్బుతో వారి ఆలోచన మేరకు ప్రాజెక్ట్ ను చేసి ప్రదర్శనలో ఉంచాలని ఆయన సూచించారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో విద్యార్థులను స్కూల్ స్థాయి నుంచే భాగస్వామ్యులను చేసేందుకు ఈ ప్రదర్శన ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమంగా నిలిచిన ప్రాజెక్ట్ ను జాతీయస్థాయిలో ప్రదర్శిస్తారని, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ప్రతిభకు సృజనాత్మకత జోడించి ప్రాజెక్ట్స్ చేయాలని ఆయన సూచించారు. సామాజిక ప్రయోజనం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా ప్రాజెక్ట్స్ చేయడంతో ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గనిర్దేశనం చేయాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచి సరికొత్త ఆవిష్కరణలతో విద్యార్థులు రాణించినప్పుడే భవిష్యత్ లో వారు గొప్పగొప్ప సైంటిస్ట్ లుగా ఎదుగుతారన్నారు. విద్యార్థులకు కావల్సిన అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని విజ్ఞానం పెంచుకోవడం, సృజనాత్మకత పెంపొందించుకోవడం ద్వారా తమ భవిష్యత్ ను గొప్పగా తీర్చిదిద్దుకోవాలని ఆయన సూచించారు.ఇన్ స్పైర్ రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికైన 50 మంది విద్యార్థులను మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎంజెపి సోసైటీ కార్యదర్శి బడుగు సైదులు అభినందించారు. భవిష్యత్ లో ఇలాంటివి మరెన్నో సాధించాలని సూచించారు.

## మత్స్య, పశుసంవర్ధకం, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ హైదరాబాద్‌లో

# మార్చి 8న 'ఫిషరీస్ స్టార్టప్ కాన్‌క్లేవ్ 2.0

*కార్యక్రమానికి హాజరు కానున్న కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్,*

*సహాయ మంత్రులు ప్రొఫెసర్ ఎస్.పి.సింగ్ బఘేల్, జార్జ్ కురియన్*




**ఢిల్లీ మార్చి 07 వెలుతురు :**
మత్స్య, పశుసంవర్ధకం, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ ఆధీనంలో పని చేస్తున్న మత్స్య విభాగం మార్చి 8న తెలంగాణలోని హైదరాబాద్‌లో ఫిషరీస్ స్టార్టప్ కాన్‌క్లేవ్ 2.0ను నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర మత్స్య, పశు సంవర్ధకం, పాడి శాఖ మంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్, సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్.పి.సింగ్ బఘేల్, పంచాయతీ రాజ్ శాఖ సహాయ మంత్రి శ్రీ జార్జ్ కురియన్ పాల్గొంటారు. ఇంకా ప్రభుత్వ అధికారులు, మత్స్య పరిశ్రమ రంగంలోని అంకుర సంస్థలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు కూడా ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు.

మత్స్య రంగంలో నవకల్పనను గురించి చర్చించి, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఈ విషయాలపై ఆసక్తి ఉన్న వర్గాల వారందరినీ స్టార్టప్ కాన్‌క్లేవ్ 2.0 ఒక చోటుకు తీసుకురానుంది. ఈ సందర్భంగా చేపలు, రొయ్యల పెంపకం రంగంలో అంకుర సంస్థలకు, ఈ–కామర్స్ అవకాశాలపైన కూడా చర్చలు నిర్వహిస్తారు. చేపలు పట్టే వృత్తికి సంబంధించిన సేవలు, వనరులను డిజిటల్ మాధ్యమం ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చి సువ్యవస్థీకృతం చేసే ప్రధానోద్దేశంతో రూపొందించిన నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్‌ఫాం (ఎన్ఎఫ్‌డీపీ) మొబైల్ యాప్‌ను ఈ కాన్‌క్లేవ్‌లో ఆవిష్కరించనున్నారు. అలాగే 'ఫిషరీస్ స్టార్టప్ గ్రాండ్ ఛాలెంజ్ 2.0'ను కూడా ప్రకటించనున్నారు. మత్స్య రంగంలో సాంకేతిక మార్పులను, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్న ప్రభుత్వ నిబద్ధతను ఈ కార్యక్రమం బలోపేతం చేస్తుంది.

దీనికి అదనంగా, మత్స్య రంగంలో అంకుర సంస్థలకు ఔత్సాహిక పారిశ్రామికవేత్త నమూనా అనుమతుల ప్రక్రియను వివరించడం వల్ల ఈ రంగంలో ఆసక్తి ఉన్న నూతన వాణిజ్య సంస్థలను గుర్తించడంతోపాటు వాటికి అవసరమైన మద్దతును అందించడానికి మార్గాన్ని సుగమం చేయనున్నారు. ఇది మత్స్య రంగంలో అంకుర సంస్థల అనుబంధ విస్తారిత వ్యవస్థ (ఎకోసిస్టమ్)ను ఇప్పటికన్నా మరింతగా పటిష్టపరుస్తుంది. టెక్నికల్ ఫీడ్‌బ్యాక్, పరస్పరానుబంధ కార్యక్రమం భారత్‌లో మత్స్య రంగ ఎకోసిస్టమ్‌కు సంబంధించిన లోతైన చర్చలకు, అలాగే జాతీయ మత్స్య పరిశ్రమాభివృద్ధి మండలి (ఎన్ఎఫ్‌డీబీ), భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) చేపట్టిన ముఖ్య కార్యక్రమాలపైన కూడా సమగ్ర చర్చలకు ఒక వేదికను అందించనుంది. అంతేకాకుండా మత్స్య పరిశ్రమలో ఇప్పటికే కార్యకలాపాలు నిర్వహిస్తున్న అంకుర సంస్థలు సైతం వాటి అనుభవాన్ని ఈ కాన్‌క్లేవ్‌లో పంచుకోనున్నాయి.

నేపథ్యం..
భారతదేశంలో చేపలు, రొయ్యల పెంపకం రంగం 3 కోట్ల మందికి జీవనోపాధిని కల్పిస్తోంది. ఈ రంగానికి సంబంధించిన అనుబంధ కార్యకలాపాల్లోనూ ఉద్యోగావకాశాలను కల్పిస్తోంది. 2015 మొదలు, ప్రభుత్వం నీలి విప్లవ పథకం, ఎఫ్ఐడీఎఫ్ (చేపలు, రొయ్యల పెంపకానికి సంబంధించిన మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి), ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై), ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహ యోజన (పీఎం–ఎంకేఎస్ఎస్‌వై) తదితర కార్యక్రమాల అమలు ద్వారా సుస్థిర వృద్ధి సాధన కోసం రూ. 38,572 కోట్లను సమకూర్చింది. భారత చేపలు, రొయ్యల పెంపకం రంగం శరవేగంగా వృద్ధి చెందుతూ ఈ క్రమంలో మత్స్య పరిశ్రమకు సంబంధించిన 300కన్నా ఎక్కువ అంకుర సంస్థల ఏర్పాటుకు మార్గాన్ని సుగమం చేసింది. దీంతో ఈ రంగంలో సామర్థ్యం, నైపుణ్యం, నవకల్పన జోరందుకుంటున్నాయి. ఈ అంకుర సంస్థలు బ్లాక్‌చైన్, ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ), కృత్రిమ మేధ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతల శక్తియుక్తులను వినియోగించుకొంటూ వాణిజ్య సరళిలో లాభసాటి కాగల పరిష్కారాలను కనుగొనే ప్రయత్నాలు చేస్తున్నాయి. వీటి ద్వారా మౌలిక సవాళ్లను పరిష్కరించడం, ఉత్పాదకతను పెంచడం, వినియోగ దశలకు మెరుగులు దిద్దాలని ఈ సంస్థలు నడుం బిగించాయి. నవకల్పననూ, మత్స్య పరిశ్రమలోని అంకుర సంస్థలకు అండదండలను అందించడానికీ మత్స్య విభాగం అనేక కార్యక్రమాలను మొదలుపెట్టింది. ఆసక్తిదారు సంస్థలు జ్ఞానాన్ని పరస్పరం ఇచ్చి పుచ్చుకొనేందుకూ, ఒక సంస్థతో మరొక సంస్థ సహకరించుకొనేందుకూ మత్స్య మంథన్ కార్యక్రమాలు ఒక వేదికగా ఉపయోగపడుతున్నాయి. సరికొత్త ధోరణులను, ఉత్తమ విధానాలను గురించి తెలుసుకోవడానికి వీలుగా చర్చలకు ఈ కార్యక్రమాలు అవకాశం కల్పిస్తున్నాయి. మత్స్య పరిశ్రమలో అంకుర సంస్థల అనుబంధ విస్తారిత వ్యవస్థను పటిష్టపరచడానికి, ఈ విభాగం ప్రత్యేక ఇంక్యుబేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై)లో మొదటి లైనాక్–ఎన్‌సీడీసీ ఫిషరీస్ బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటర్ (ఎల్ఐఎఫ్ఐసీ)ని 2021లో గురుగ్రామ్‌లో ప్రారంభించారు. రూ.9 కోట్ల మొత్తం వ్యయంతో చేపలు, రొయ్యల పెంపకానికి ఉద్దేశించిన ఒక బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటరును అసోంలో గౌహతి బయోటెక్ పార్కులో ఏర్పాటు చేశారు. కనీసం 100 మత్స్య రంగ అంకుర సంస్థలు, సహకార సంఘాలు, ఎఫ్‌పీఓలు, ఎస్‌హెచ్‌జీలకు సాయం చేయడానికి మరో 3 ప్రతిష్ఠాత్మక సంస్థలు.. మేనేజ్ హైదరాబాద్, ఐసీఏఆర్–సీఐఎఫ్ఈ ముంబయి, ఐసీఏఆర్–సీఐఎఫ్‌టీ కోచి..లను ఇంక్యుబేషన్ సెంటర్లుగా మత్స్య విభాగం నోటిఫై చేసింది. మత్స్య పరిశ్రమలో అంకుర సంస్థలకు సంబంధించిన అనుబంధ విస్తారిత వ్యవస్థను బలపరచడానికి ఈ విభాగం ఆసక్తిదారుసంస్థలతో క్రమం తప్పక సంప్రదింపుల కోసం అవకాశాన్ని అందిస్తోంది. సవాళ్లను పరిష్కరిస్తూ, ఆర్థిక సహాయాన్ని అందిస్తూ, ఈ రంగంలో వృద్ధికి చోదకశక్తిగా నిలచే సానుకూల విధాన నిర్ణయాలకు రూపకల్పన కూడా చేస్తోంది.




www.velthuru.com

RNI TEL TEL/ 2019 / 78609

రంగారెడ్డి

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక

శనివారం 08 మార్చి 2025

సంపుటి :06 సంచిక : 278 , పేజీలు : 12 వెల:రూ.5/-

TELANGANA, ANDHRA PRADESH

## 10న గ్రూప్-1 ఫలితాలు వెల్లడి

- ప్రకటించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్

**హైదరాబాద్,మార్చి7( వెలుతురు):** గ్రూప్స్ ఫలితాల వెల్లడికి టీజీపీఎస్సీ తేదీలను ఖరారు చేసింది. ఈ నెల 10వ తేదీన గ్రూప్-1 ఫలితాలను వెల్లడించనుంది. 10 నుంచి 18వ తేదీ మధ్య గ్రూప్-1, 2, 3 ఫలితాలను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. గ్రూప్-

5 లో..

## దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించే కుట్రలు

- డీ లిమిటేషన్‌తో సీట్ల తగ్గింపునకు ఎత్తులు
- దక్షిణ భారతంలో బిజెపికి 29 ఎంపి సీట్లే
- ఎక్కడా అధికారంలో లేకపోవడంతో కక్షతీర్చుకునే ప్రయత్నం
- ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో సిఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,మార్చి7( వెలుతురు):** దక్షిణాది రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకోవడానికే కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నియోజకవర్గాల పునర్విభజన చేపడుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. ఎక్కడా అధికారంలో లేమని, రామని తెలుసుకునే ఇలా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. జనాభా ప్రాతిపదిక పేరుతో అన్యాయం చేసేందుక మోడీ ఎత్తులు వేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు డీలిమిటేషన్ అంశంపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్‌పై తమిళనాడు నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతున్న వేళ 'ఇండియా టుడే' నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో రేవంత్ రెడ్డి శుక్రవారం మాట్లాడారు. 'దక్షిణాదిలో భాజపాకు తగిన ప్రాతినిధ్యం లేదు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటికీ.. ఆ పార్టీ సాధించిన 240లో దక్షిణాదిలో గెలిచింది కేవలం 29 స్థానాలే. దక్షిణాదిలోని ఏ ఒక్క రాష్ట్రంలో కూడా ఆ పార్టీ అధికారంలో లేదు. ఏపీలో జూనియర్ భాగస్వామిగా ఉంది. అందుకే ప్రతీకారం తీర్చుకోవాలని భాజపా భావిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలకు మేలు చేకూర్చేలా డీలిమిటేషన్‌కు సిద్ధమవుతోందని రేవంత్ రెడ్డి అన్నారు.కేంద్రం ఆదేశాల మేరకే దక్షణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమగ్రంగా అమలు చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. మరో 30ఏళ్ల డీలిమిటేషన్ పక్రియను వాయిదా వేయాలని, అప్పుడు దక్షిణాది

5 లో..

## గుజరాత్‌లో నేడు అంతర్జాతీయ మహిళాదినోత్సవం

మహిళా రక్షణలో పాల్గొననున్న ప్రధాని మోడీ



**గాంధీనగర్,మార్చి7( వెలుతురు):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్ లోని నవ్‌సారీ జిల్లాలో నిర్వహించబోయే ఉమెన్స్ డే వేడుకలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి మహిళా పోలీసులే భద్రత కల్పించనుండటం విశేషం. ప్రధాని పాల్గొనే

5 లో..

## వచ్చేవారం నుంచి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో/ ఖమ్మం , మార్చి 7:** వచ్చేవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమా చార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. శు క్రవారం నాడు పాలేరు నియోజక వర్గంలోని కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని ఈ రోజుతో 15 నెలలు అయ్యిందని గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్థంగా తయా రైందని అయినా కూడా తెలంగాణ

10 లో..

## సీఎం గారు.... ఇదేం పాలన?

- ఉద్యోగులకు డీఏలివ్వరు....ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు పెంచరా?
- డ్రైవర్లు, వర్క్ ఇన్ స్పెక్టర్లకు 25 శాతానికిపైగా వేతనాలు తగ్గించడం దుర్మార్గం?
- నాలుగేళ్లుగా ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు ఎందుకు పెంచడం లేదు?
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- తక్షణమే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలను పెంచండి
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పినా తీరు మారదా?
- పెంచాల్సిన వేతనాలను తగ్గించడమేంది?
- ఇది కాంగ్రెస్ ప్రభుత్వ మతిలేని చర్య



**హైదరాబాద్ వెలుతురు మార్చి 07:** రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో పనిచేసే ఔట్ సోర్సింగ్ శానిటేషన్ ఉద్యోగుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గం. పట్టణాల పరిశుభ్రతలో శానిటేషన్ సిబ్బంది పాత్ర

5 లో..

## ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

- 2.5 శాతం డిఏ ప్రకటించిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర
- డిఏ ప్రకటనతో ప్రతి నెల ఆర్టీసీ పై 3.6 కోట్లు అదనపు భారం
- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మది నుండి వచ్చిన ఆలోచన రేపు మహిళా దినోత్సవం నుండి అమలులోకి
- మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు
- కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఆడబిడ్డల అభివృద్ధి తెలంగాణ ప్రగతి గా రేపు ఇందిరా మహిళా శక్తి బస్సుల ప్రారంభం.
- మండల మహిళా సమైక్య సంఘాల ద్వారా మొదటి దశలో 150 బస్సులు అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ లోకి
- తరువాత దశలో 450 బస్సులు మొత్తం 600 బస్సులు మహిళా సంఘాల ద్వారా అద్దె ప్రాతిపదికన ఒప్పందం
- మహిళ దినోత్సవం సందర్భంగా లాంఛనంగా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



(రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 7:** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఆర్టీసీ యాజమాన్యం తో చర్చించి ఆర్టీసీ ఉద్యోగులకు 2.5 శాతం డిఏ ప్రకటిస్తున్నట్లు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2.5 శాతం డిఏ వల్ల ఆర్టీసీ పై ప్రతి నెల 3.6 కోట్ల భారం పడనుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన తరువాత ఇప్పటి వరకు 150 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. దాదాపు 5 వేల కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మహా లక్ష్మి పథకం ప్రారంభం తరువాత మహిళా ప్రయాణికుల సంఖ్య దాదాపు ప్రతి రోజూ 14 లక్షల మహిళలు

5 లో..

## ప్రభుత్వం ఆధ్వర్యంలో నేడు అఖిలపక్ష భేటీ

- ప్రజాభవన్ వేదికగా భట్టి అధ్యక్షతన సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరు కానున్న సిఎం రేవంత్
- కిషన్ రెడ్డి, బండి తదితరులను ఆహ్వానించిన భట్టి



**హైదరాబాద్,మార్చి7( వెలుతురు):** పార్లమెంట్ మలివిడత సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో

5 లో..

## నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

- మోడీ నాయకత్వంలో త్వరలో జనగణన
- వచ్చే పార్లమెంట్ నాటికి మహిళా రిజర్వేషన్లు
- మహిళా దినోత్సవ శుభాకంక్షలు తెలిపిన కిషన్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి7( వెలుతురు):** త్వరలోనే మోదీ నేతృత్వంలో జన గణన జరగబోతుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల పునర్విభజన జరగబోతుం దన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలు అవుతాయని పేర్కొన్నారు. ఇప్పుడున్న స్థానాల్లో ఏ ఒక్క సీటు తగ్గకుండా అసెంబ్లీ, లోక్ సభ స్థానాల పునర్విభజన జరుగుతుందని వెల్లడించారు. కావాలనే ఇక్కడున్న రేవంత్ సర్కార్.. బీఆర్ఎస్, డీఎంకే పార్టీలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఏ ఒక్క సీటును కూడా తగ్గించే ఆలోచన తమకు లేదని చెప్పారు. కొంతమంది దక్షిణ భారతంలో ఆల్ పార్టీ మీటింగ్ అంటూ హడావుడి చేస్తున్నారు.. జనాభా లెక్కల సేకరణ చేస్తూ నియోజకవర్గాల

5 లో..

## మహిళల సాధికారితకు పెద్దపీట

- వారు స్వయం శక్తితో ఎదగాలన్నదే లక్ష్యం
- ఇందిరమ్మ రాజ్యంలో మహిళల ఆర్తికాభివృద్ధి
- మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీతక్క




**హైదరాబాద్,మార్చి7( వెలుతురు):** రాషట్ర మహిళలకు మంత్రి సీతక్క అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ రోజు మహిళలందరికీ శుభ దినం అని,మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది ఇందిరమ్మ రాజ్యం

5 లో..

## డీపీవోల కేడర్ క్రమబద్ధీకరణ ప్రతిపాదనకు ఆమోదం

- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ప్రతిపాదనలకు ఓకే
- ఏపీ ప్రైవేటు యూనివర్సిటీల చట్ట సవరణ బిల్లుకు ఆమోదం
- ఎపి కేబినేట్ పలు కీలక నిర్ణయాలు



**అమరావతి, మార్చి7 ( వెలుతురు):** డీపీవోల కేడర్ క్రమబద్ధీకరణ ప్రతిపాదనకు ఎపి కేబినెట్ ఆమోదం



5 లో..

## తెలంగాణలో 21మంది ఐపీఎస్‌ల బదిలీ



5 లో..

## క్యాబినెట్ కలహాలు- మంత్రుల వాగ్వాదాలు నేను చెప్పిందే జరిగింది

- బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 7:** క్యాబినెట్ కలహాలు-మీటింగ్ లో బట్టబయలు, క్యాబినెటులో జరుగుతున్న కలహాల గురించి కథలు కథలుగా చెప్పుకుంటున్నారని మొన్న నేను మీడియా చిట్ చాట్ లో మాట్లాడిన అంశాలు నూటికి నూరు పాళ్లు వాస్తవాలని నిన్నటి క్యాబినెట్ మీటింగ్ రుజువు చేసింది. క్యాబినెట్ భేటీలో ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి చర్చ జరిగిన

5 లో..

# సంపాదకీయం..

## మహిళలకు అగ్రాసనంతోనే అభివృద్ధి !

ఏటా ప్రపంచ మహిళా మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నా..భారత్‌లో మాత్రం ఇంకా మహిళా సాధికారత రావడం లేదు. మహిళను విలాసవస్తువుగానే చూస్తున్నారు. అనేకానేక అవరోధాల మధ్య కూడా తమతమ రంగాలలో శక్తిమంతమైన మహిళగా ఆమె నిరూపించుకుంటూనే ఉంది. వ్యక్తిత్వ హననం జరుగుతున్నా..సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటూనే ఉంది. మహిళాభ్యుదయమే దేశాభ్యుదయం అని మనమంతా కీర్తిస్తూ వారిని మభ్య పెడుతున్నామని గుర్తించాలి. మహిళా సమానత్వ మే సమాజానికి హితం చెబుతున్న పాలకులు సమాన గౌరవం ఇచ్చి చట్టసభల్లో ప్రవేశించేలా చేయడంలో మాత్రం విఫలం అవుతున్నారు. మహిళల్లో స్ఫూర్తిని నింపడమే గాకుండా, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి వారిని మనతో సమానంగా ముందుకు తీసుకుని వెళ్లడంలో పురుష సమాజం విఫలమయ్యిందన దంలో సదేహం లేదు. ఇక దీనిని సవాల్‌గా తీసుకుని మహిళలే తమ హక్కుల కోసం పోరాడాలని గుర్తుంచుకోవాలి. మహిళల రక్షణకు మరిన్ని కఠిన చట్టాలు తీసుకుని వస్తే తప్ప వారికి రక్షణ కల్పించలేం. హత్యలు, అత్యాచారాలు నిరోధానికి పాలకులు కఠినంగా వ్యవహరించడం లేదు.మహిళలను గౌరవించే మనదేశంలో మహిళల కోసం ఏం చేశారంటూ ఏమీ లేదు.ఓ గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేయడం మాత్రం అభినందించాల్సిందే. ఘనత వహించిన మోదీకి ఇవన్నీ తెలియనివి కాదు. మహిళా బిల్లును ఆమోదించినా..అది అందని ద్రాక్షగా మిగిలింది. జనాభా లెక్కల సేకరణ తరవాత డీ లిమిటేషన్‌తో దానికి లంకె పెట్టారు. దీంతో మరో రెండుమూడేళ్లు వేచిచూడక తప్పదు. ప్రధానంగా మహిళలకు ఉద్యోగ,ఉపాధి హామీల్లో పెద్దపీట వేయాలి. అలాగే వారికి ఉచిత విద్యను అందచేయాలి. ఉన్నత చదువులకు వెళ్లే వారికి వడ్డీరహిత రుణాలు అందించాలి. మహిళా సదస్సులు నిర్వహిస్తూ....మహిళల గురించి గొప్పగా చెప్పుకుంటున్నా వారి అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. ఆడపిల్లల చదువులకు, క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఏవీ అమలు కావడం లేదు.ఆడపిల్లల చదువులకు ప్రత్యేక రుణాలు, వడ్డీలేని పథకాలు అమలుచేసివుంటే బాగుండేది. ఉద్యోగాలు లేవు. చదువుకునే మహిళలకు కకనీసం ఫ్రీ చదువులు లేవు. విద్యా రుణాలు తీసుకుంటే కనీసం వడ్డీ మాఫీ గురించి కూడా ఆలోచన చేయడం లేదు. అలాచేసివుంటే బేటీపడావో..బేటీ బచావోకు అర్థం ఉండేది. ఆర్థిక మంత్రిగా ఓ మహిళ ఉన్నా మహిళలకు ప్రత్యేకంగా ఒనగూరుతున్న ప్రయోజనం లేదు. తక్షణం మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడంలో అధికార విపక్ష సభ్యులు ఉమ్మడిగా విఫలం అయ్యారు. బిల్లును పాస్ చేసినా అమలు కాకుండా అటకెక్కించారు. ఈ బిల్లుతో రాజకీయ లబ్ధి పొందానలన్న బిజెపి ఎత్తుగడ మాత్రం ఫలించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు ఇలా ఏటేటా జరుపుకుంటున్నా...మన నేతల్లో మార్పు రావడం లేదు. చట్టసభల్లో వారికి రావాల్సిన వాటాను కావాలనే ఇంతకాలం అడ్డుకున్నారు. సమాజంలో మహిళలకు ఉన్న అత్యుతన్నస్థాయి గౌరవాన్ని మనమే దిగజార్చుకుంటున్నా పెద్దగా భయపడడం లేదు. చట్టసభల్లో కనీసం వారి అభిప్రాయా లకు విలువను ఇచ్చినట్లుగా ఉంటే బాగుండేది. కానీ అలా జరగడంలేదు. కేవలం వారికి శుభాకాంక్షలు చెప్పడంతో బడానేతలు తప్పించుకుంటున్నారు. తమ ధర్మాన్ని విస్మరించారు. సమాజం కూడా వారిని ఇంకా విలాసవస్తువుగానే చూస్తున్నది.. అమ్మాయి కనిపిస్తే అత్యాచారం చేయడమే లక్ష్యంగా మృగాళ్లు చెలరేగి పోతున్నారు. వారి గౌరవానికి భంగం కలిగించే అంశాలపై యుద్ధం చేయాలి. పురుషాహంకార సమాజాన్ని నిలదీయాలి. నిగ్గదీయాలి. తమ హక్కులను సాధించే వరకు పోరాటాన్ని కొనసాగించాలి. భారత రాజకీయాల్లో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నా తగినంతగా ప్రోత్సాహం మాత్రం దక్కడం లేదు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఎందుకనో రాజకీయంగా ముందుకు సాకుండా అణగ దొక్కుతున్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కారణంగా ఎందరో మహిళలు తమ సత్తా చాటుతున్నారు. అసెంబ్లీ,పార్లమెంటుల్లో మాత్రం రిజర్వేషన్ల దక్కితేనే మరింతగా రాణిస్తారు. వారిని అణచి వేయడం వల్ల 50శాతం జనాభా ఆకాంక్షలను కాలరాస్తున్న వారం అవుతున్నాం. మహిళా సాధికారతతో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పాలన సాగాలి. అన్నిరంగాల్లో మహిళలకు సముచిత భాగస్వామ్యం కల్పించి నప్పుడే సామాజిక ప్రగతి సాధ్యపడుతుంది. అలాగే చదువుకునే అమ్మాయిలకు ఉచిత విద్యా రుణాలు అందాలి. అలాగే వారి ఉన్నత విద్యకు ప్రభుత్వాలు చేయూత నివ్వాలి. బేటీపడావో . . బేటీ బచావో నినాదం కార్యరూపం దాల్చాలి. మహిళలను విలాసవస్తువుగా చూసే సంస్కృతిపై కఠినంగా వ్యవహరించాలి. అత్యాచారాలు, వేధింపులపై కఠినంగా వ్యవహరించేలా చట్టాలు రావాలి. ప్రజాస్వామ్యంలో కేవలం అధికార పక్షమే కాదు ప్రతిపక్షాలకూ, ప్రజలందరికీ పాత్ర ఉంటుంది. ఇది గమనించి అందరూ ముందుకు సాగాలి. మహిళల గొప్పతనాన్ని భారతీయ మహిళల ఆదర్శాలను ప్రముఖంగా ప్రస్తావించిన మన సంస్కృతిని ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలో సమాజం వారిపట్ల గౌరవభావంతో సాగాలి. విద్యా,క్రీడా, సాంస్కృతిక రంగాల్లో వారిని ముందుకు నడిపించేలా నిర్ణయాలు తీసుకుని ముందుకు సాగాలి. అప్పుడే మనం ఆశించిన మహిళాభ్యుదయం సాకారం అవుతుంది. అలాగే మహిళల పట్ల అకృత్యాలకు పాల్పడే మృగాళ్లను కఠినంగా శిక్షించాలి. అవసరమైతే ఉరిశిక్షలకు కూడా వెనకాడరాదు. వరకట్న వేధింపులు వంటివి లేకుండా చూడాలి. పనిప్రదేశాల్లో రోణ కల్పించాలి. ఇవన్నీ కూడా అమలుకు కఠిన చట్టాలే శరణ్యం.

# తన అదృష్టాన్ని తానే రూపొందించుకున్న మహిళ



కొన్ని కథలు కలలతో మొదలవుతాయి. కానీ ఆమె కథ మాత్రం ఒక అగ్నితో మొదలైంది. మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాలో బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన దీప్తి కొమ్మెర, చిన్నప్పుడు కరీంనగర్, ఆదిలాబాద్‌లో పెరిగింది. జీవిత ప్రయాణం ఆమెను కొత్త దిశగా తీసుకెళ్లింది. వివాహం అనంతరం బ్రాహ్మణ మహారాష్ట్రియన్ కుటుంబానికి కోడలిగా చేరి, దీప్తి మసాడే గా తన కొత్త జీవితాన్ని స్వీకరించింది.

కొత్త భాష, కొత్త ఊహలు – ఒక సాహసయాత్ర వివాహం తరువాత ఆమెకు కొత్త సవాళ్లు ఎదురయ్యాయి. మరాఠీ భాష పూర్తిగా తెలియదు. అయితే అత్తమామల ప్రోత్సాహం, భర్త ఉత్సాహంతో మరాఠీ నేర్చుకోవడమే కాదు, తెలుగుతో పాటు ఇంగ్లీష్, హిందీ, సంస్కృతం, తమిళ భాషల్లోనూ ప్రావీణ్యం సంపాదించింది.




### అభ్యాసంతో ఎదుగుదల - ఒక స్ఫూర్తిదాయక ప్రయాణం

విద్యలో ఆసక్తి ఉన్న దీప్తి వివాహం తర్వాత కూడా తనకిష్టమైన రంగాల్లో మెళకువలు నేర్చుకుంటూ ముందుకు సాగింది. సింబయాసిస్ కాలేజ్, పుణేలో ఎంబీఏ, ముంబైలో వెబ్ డిజైనింగ్, టాలీ & టాక్సేషన్ కోర్సులు పూర్తిచేసింది. AOL కోర్సులను కూడా పూర్తి చేసి తన పరిజ్ఞానాన్ని విస్తరించుకుంది.

బహుముఖ ప్రతిభతో రంగరించిన జీవితం ఒక్క రంగానికే పరిమితం కాకుండా, ఆమె అనేక విభాగాల్లో నైపుణ్యం సాధించింది.

- అనువాదకురాలు
- HR ప్రొఫెషనల్
- డబ్బింగ్ ఆర్టిస్ట్
- యోగా ఇన్‌స్ట్రక్టర్
- శ్లోకాలు బోధించే గురువు
- నృత్య ప్రేమికురాలు
- పాఠశాల ఉపాధ్యాయురాలు & వైస్ ప్రిన్సిపల్
- మోడల్
- వెబ్ డిజైనర్
- కంటెంట్ రైటర్
- రివ్యూయర్
- ఎంట్రప్రెన్యూర్
- NAATI ఇన్‌స్ట్రక్టర్ (ఆస్ట్రేలియాలో)

కుటుంబానికి తల్లిగా, సమాజానికి ఆదర్శంగా ఇవన్నీ సాధించినప్పటికీ, ఆమె కుటుంబానికి ఇచ్చే ప్రాముఖ్యత ఎప్పుడూ తగ్గలేదు. ఇద్దరు పిల్లల తల్లిగా కుటుంబాన్ని సమతుల్యం చేస్తూనే తన కలలను కూడా కొనసాగిస్తోంది. ఆమె సృష్టించిన ఈ ప్రయాణానికి ఆమె కుటుంబమే వెనుకబలంగా ఉంది.

### ఆలోచన గొప్పదైతే, సాధన అసాధ్యాన్ని సాధ్యం చేస్తుంది

“ఒక్క మహిళా కలలు కంటే ధైర్యం చేస్తే, అసాధ్యమైనదాన్ని సైతం సాకారం చేసుకోవచ్చు! కుటుంబం అండగా ఉంటే, ఆ మహిళ విజయశిఖరాలను అధిరోహించగలదు.” అని ఆమె నమ్మకం.

### పురస్కారాలు - సాధనకు గుర్తింపులు

ఆమె ప్రతిభకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక శిక్షక్ రత్న అవార్డు మరియు బెస్ట్ టీచర్ అవార్డు లభించడం గర్వకారణం. ఇవి కేవలం ఆమె విజయానికి గుర్తులు మాత్రమే కాదు, కుటుంబం, పాఠశాల డైరెక్టర్ల సహకారం, విద్యార్థుల ప్రేమకు నిదర్శనాలు.

ఈ సాధన వెనుక ఉన్న ప్రతి ఒక్కరికి ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తుంది. కుటుంబం ఒక మహిళ కలలను అర్థం చేసుకుని మద్దతునిస్తే, ఆ కలలు ఎంత దూరమైనా చేరగలవని ఆమె తన జీవితంతో నిరూపించింది. “కుటుంబ మద్దతుతో ఒక మహిళా సాధించలేనిది ఏమీలేదు!”

**అందరి మహిళకు హ్యాపీ ఉమెన్స్ డే!**

# లింగ వివక్షకు దూరంగా మహిళ

- వారిని సమానంగా ముందుకు నడిపించాలి
- లింగవివక్ష లేని సమాజమే లక్ష్యం !




**న్యూఢిల్లీ,మార్చి7( వెలుతురు):** 1975వ సంవత్సరం నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి అధికారికంగా నిర్వహించటం ప్రారంభించింది. అంతేకాదు, ప్రతి ఏటా ఏదో ఒక ఇతివృత్తం అంటే థీమ్‌తో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. అంతర్జాతీయ మహిళా సమానత్వం 2025 థీమ్‌గా నిర్ణయించారు. అంటే లింగ వివక్ష లేకుండా ముందుకు సాగడం అన్నది ఈయేటి సంకల్పంగా ప్రకటించారు... స్త్రీలు సాధికారత పొందాలంటే వారి ఆకాంక్షలకు సమాజం ఆమోదం తెలపాల్సిందే. ఒక స్త్రీ అంటప్రెన్యూర్ కావాలనుకున్నా, పెద్ద పెద్ద సంస్థల్లో నాయకత్వ స్థానానికి ఎదగాలనుకున్నా, కాన్పు సమయంలో బ్రేక్ తీసుకుని నాలుగైదేళ్ల తర్వాత తిరిగి తన ఉద్యోగం చేయాలని అనుకున్నా, పెళ్లి తర్వాత పై చదువులకు వెళ్లాలను కున్నా, గృహిణిగా ఉంటూ ఇంటిపట్టునే ఏదైనా పనిచేసి సంపాదించాల నుకున్నా వారికి అడ్డుగా నిలవకపోవడమే చేయవలసింది. ఒక అధ్యయనం ప్రకారం స్త్రీలు తమ సంపాదనలో 90 శాతం కుటుంబం కోసం ఖర్చు పెడతారు. పురుషులు నలభై,యాభై శాతం ఖర్చు పెడతారు. స్త్రీలు సాధికారత పొందడం అంటే తాము ఏం చేసినా పడి ఉంటుందనే భావన నుంచి పురుషులను బయట పడేయడం అని అర్థం చేసుకోవాలి.అభివృద్ధి విధాన రూపకల్పనకు సంబంధించి నిర్ణయం తీసుకునే ప్రక్రియలో మహిళలను ఆర్థికంగా భాగస్వాములుగా ఎలా చేయవచ్చో థీమ్ హైలైట్ చేస్తుంది. భవిష్యత్ వైపు అడుగులు వేయాలంటే మహిళలను ముందుకు తీసుకుని వెళ్లడంతో పాటు, లింగవివక్ష లేకుండా చేయాలి. యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా ....అన్న ఆర్యోక్తిని మననం చేసుకోవడం నిరంతరంగా సాగాలి. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలందు కొంటారు. ఎక్కడ స్త్రీలు గౌరవించబడరో అక్కడ ఎంత గొప్ప సత్కార్యాలైననూ ఫలించవు అని మన సంస్కృతి తెలుపుతుంది. ఎక్కడ స్త్రీలు గౌరవింపబడతారో, ఎక్కడ స్త్రీలను దేవతగా భావించి పూజి స్తారో, అక్కడ సర్వసంపదలూ ఉండడమే కాక రథ, గజ, తురగ పదాదులతో కూడిన లక్ష్మీ దేవి అచంచలయై నిలబడుతుంది.



విప్లవాత్మక మార్పుల కోసం అడుగు వేయాలని తెలిపింది. మహిళల పురోగతిని నిరోధించే సాంస్కృతిక, చారిత్రక, సామాజిక–ఆర్థిక అవరోధాల అడ్డును తొలగించాలనేది ఈ థీమ్ ముఖ్య ఉద్దేశ్యం.స్త్రీలు సాధికారత, ఆర్థిక స్వావలంబన పొందాలంటే ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలి. ముఖ్యంగా దిగువ, మధ్యతరగతి స్త్రీలకు ఆర్థిక అక్షరాస్యతను కలిగించాలి. వ్యక్తిగత ఖర్చులు, కుటుంబ బడ్జెట్, పొదుపు, ఆదాయం తెచ్చే పెట్టుబడి... వీటి గురించి అవగాహన ఉండాలి. 'మీ జీవితం మీ చేతుల్లో ఉండాలంటే' మీ దగ్గర ఎంత డబ్బు ఉండాలి... అందుకు ఏమి చేయాలో తెలుసుకోవాలి. సొంత ఆస్తి, స్వీయపేరు మీద పాలసీలు, ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు, షేర్లు, ఎమర్జన్సీ ఫండ్ కలిగి ఉండటం, డిజిటల్ పరిజ్ఞానం పొంది ఉండటం? అంటే ఆర్థిక లావాదేవీలు ఫోన్‌మీద, కంప్యూటర్ మీద చేయగలిగి వేగంగా పనులు నిర్వర్తించ గలగడం. కుటుంబ సౌభాగ్యమే దేశ సౌభాగ్యం అనుకుంటే కుటుంబంలో కీలకమైన వాటాదారైన స్త్రీ ఎంత ఆర్థిక సమృద్ధితో ఉంటే దేశ సమృద్ధి అంతగా పెరుగుతుంది. ఉమెన్స్ డే సందేశం అదే. స్త్రీలు సాధికారత ఎప్పుడు పొందుతారంటే ఆర్థికంగా వారు స్వేచ్ఛ పొందినప్పుడు. స్త్రీలకు సామాజికంగా, కుటుంబ పరంగా హక్కులు ఉంటాయి. అయితే ఆ హక్కులను దక్కించు కోవాలంటే వారికి ఆర్థిక ఆత్మవిశ్వాసం ఉండాలి.'ఎవరో ఒక అయ్య చేతిలో పెట్టడానికి' అనుకునే తల్లిదండ్రులు, భర్త సంపాదన వల్ల మాత్రమే ఆమె బతకాలనుకునే తల్లిదండ్రులు ఆమె చదువును నిర్లక్ష్యం చేయడం గ్రామీణ భారతంలో నేటికీ జరుగుతూనే ఉంది. ఆడపిల్లకు ఆస్తిపాస్తులు ఇచ్చినా చదువు వల్ల వచ్చే, ఆమెకై ఎంచుకునే ఉపాధి నుంచి వచ్చే సంపాదన కలిగించే ఆత్మవిశ్వాసం వేరు. స్త్రీలను 'అదుపులో ఉంచడం' అంటే వారిని ఆర్థిక వనరుల నుంచి దూరంగా పెట్టడమే. కుటుంబపరంగా, సామాజికంగా తన జీవితం ఏ విధంగా గడవాలని స్త్రీ ఆశిస్తుందో ఆ నిర్ణయాన్ని వెల్లడించే శక్తి ఆర్థిక స్వావలంబన వల్ల కలుగుతుంది.

(మొదటి పేజీ తరువాయి..)

## 10న గ్రూప్-1 ఫలితాలు వెల్లడి

2 ఫలితాలకు సంబంధించి 11వ తేదీన జనరల్ ర్యాంకింగ్ జాబితా ప్రకటించనున్నారు. గ్రూప్-3 ఫలితాలకు సంబంధించి 14న జనరల్ ర్యాంకింగ్ జాబితా విడుదల చేయనున్నారు. ఈ నెల 17న హాస్టల్ వెల్ఫేర్ తుది ఫలితాలను, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ÷నైల్ ఫలితాలను ప్రకటించనున్నట్లు టీజీపీఎస్సీ అధికారులు వెల్లడించారు రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి నిర్వహించిన ప్రధాన పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ముగిసింది. అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా 1:2 నిష్పత్తిలో మెరిట్ జాబితా వెల్లడికి టీజీపీఎస్సీ తుది పరిశీలన కొనసాగిస్తోంది. షెడ్యూల్ ప్రకారం.. మార్చి 10న గ్రూప్-1 ఫలితాల విడుదల, అదే రోజు అభ్యర్థుల ప్రొవిజనల్ మార్కుల వివరాలనూ వెల్లడించనుంది. అనంతరం ఆయా అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ఉంటుంది. మార్చి 11న గ్రూప్-2 జనరల్ ర్యాంకింగ్ జాబితాను ప్రకటించనుంది. 14న గ్రూప్-3 జనరల్ ర్యాంకింగ్ జాబితాను కమిషన్ వెల్లడించనుంది. 17న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ తుది ఫలితాలు విడుదల చేయనున్నారు.

## గుజరాత్‌లో నేడు అంతర్జాతీయ మహిళాదినోత్సవం

ఈ కార్యక్రమంలో కేవలం మహిళా పోలీసు సిబ్బందితో భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ఆ రాష్ట్ర మంత్రి హర్ష్ సంఘవి తెలిపారు. హెలిప్యాడ్ నుంచి వేదిక వరకూ ప్రధాని మోదీ భద్రతా ఏర్పాట్లను మహిళా పోలీసులు మాత్రమే నిర్వహిస్తారని వెల్లడించారు. ప్రధాని పాల్గొనే కార్యక్రమానికి కేవలం మహిళా పోలీసులే పహరా కాయడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. ఇక ఈ కార్యక్రమానికి భద్రత కల్పించేవారిలో ఐపీఎస్ అధికారుల నుంచి కానిస్టేబుళ్ల వరకూ 2,300 మందికి పైగా మహిళా పోలీసులు ఉంటారని మంత్రి తెలిపారు. అందులో 2,100 మందికిపైగా కానిస్టేబుళ్లు, 187 మంది ఎస్సైలు, 61 మంది పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, 16 మంది డీఎస్పీలు, ఐదుగురు ఎస్పీలు, ఒక ఐజీ, ఒక అదనపు డీజీపీ ఉంటారని మంత్రి వివరించారు. సీనియర్ మహిళా ఐపీఎస్ అధికారిణి, హోంశాఖ కార్యదర్శి అయిన నిపుణా తోరావణే భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇదో అరుదైన రికార్డు కానుందని కూడా పేర్కొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

అదనంగా ప్రయాణం చేస్తున్నారు. దీనివల్ల ఉద్యోగుల పై పని ఒత్తిడి పెరిగిన వారు నిరంతరం శ్రమిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మదిలో నుండి వచ్చిన ఆలోచన మహిళా దినోత్సవం సందర్భంగా రేపు ( శని వారం)అమలులోకి రానుంది. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తుంది. మహిళా ప్రయాణికుల అదనంగా పెరగడంతో ఆర్టీసీ బస్సుల డిమాండ్ పెరిగింది. మహిళా సమైక్య సంఘాల చేతే బస్సులు కొనిపించి ఆర్టీసీలో అద్దె ప్రాతిపదికన బస్సులు పెట్టించి మహిళలు ఆదాయాన్ని అర్జించాలని భావించిన మంత్రి పొన్నం ప్రభాకర్ పంచాయతీ రాజ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తో పాటు అధికారులతో పలుమార్లు చర్చించారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా మొదటిసారి మహిళా సంఘాల చేత ఆర్టీసీ బస్సులు అద్దె ప్రాతిపదికన పెట్టీ బస్సులకు యజమానులను చేస్తూ మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం విజయం సాధించింది. రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వివిధ పథకాలు ఇప్పటికే అమలులోకి తీసుకువచ్చింది. శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా మొత్తం 600 బస్సులు మహిళా సమైక్య సంఘాల ద్వారా ఆర్టీసీ తో అద్దె ప్రాతిపదికన ఒప్పందం జరగగా రేపు మొదటి దశలో 150 బస్సులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఇందిరా మహిళా శక్తి బస్సులు మొదటి దశలో 150 మండలాల్లో ప్రతి మండలానికి ఒక మండల మహిళా సమైక్య సంఘం ద్వారా ఒక బస్సు రేపు ప్రారంభం కానుంది. ఈ పైలెట్ ప్రాజెక్టు పాత ఉమ్మడి జిల్లాలైన వరంగల్ ,ఖమ్మం ,కరీంనగర్ , మహబూబ్ నగర్ జిల్లాలను పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసి మహిళా సంఘాలను భాగస్వామ్యం చేశారు. మండల మహిళా సమైక్య ల ద్వారా కొనుగోలు చేసిన ఇందిరా మహిళా ఆర్టీసీ బస్సుల ద్వారా బస్సుల డిమాండ్ ప్రయాణికులకు ఉపశమనం కలగనుంది. మహిళా ప్రయాణికులకు ఇబ్బందులు తొలగనున్నాయి.

## నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

పునర్విభజన చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి కార్యాలయంలో జరిగినకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి.. అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ స్థానాల్లో ఒక్కటి కూడా వదిలిపెట్టవద్దు.. కుటుంబ రాజకీయాలు వద్దు.. ఇది మంచి సంప్రదాయం కాదని కిషన్ రెడ్డి సూచించారు. మహిళను శక్తిగా కొలిచే సంప్రదాయం ఒక్క భారత్‌లోనే ఉందని అన్నారు. ఇంటిని నడిపే మాతృమూర్తి మహిళ అని పొగిడారు. పార్టీలో ఎలాంటి బాధ్యతలు ఇచ్చిన అద్భుతంగా మహిళా మోర్చా నేతలు పని చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా మహిళలు బాగా పని చేశారు.. దేశ సరిహద్దుల్లో రక్షణ విభాగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోనే అత్యధిక మహిళా పైలట్లు ఇండియాలో ఉన్నారు.. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసిన ప్రభుత్వం మోదీది అని కిషన్ రెడ్డి తెలిపారు. ప్రసూతి సెలవులు 26 వారాలకు పొడిగించిన ఘనత మోదీ సర్కార్‌ది అన్నారు. కొత్త పార్లమెంట్ భవనంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లునే ఆమోదించారని పేర్కొన్నారు. మరోవైపు.. 2014-2019 తొలి తెలంగాణ ప్రభుత్వంలో మహిళా మంత్రి లేకుండా పాలన సాగిందని ఆరోపించారు. ఎక్కువ మంది మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కాలికి గజ్జె కట్టి మండుటెండల్లో మహిళలు పాల్గొన్నారు.. కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ లానే పాలన చేస్తోందని మండిపడ్డారు. ఫ్రీ బస్ ఇచ్చిన రేవంత్.. అందులో తిరుగుతూ మిగిలిన హామీలు అమలు చేసినట్లు ఫీల్ అవ్వమని మహిళలకు చెబుతున్నారన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాల్సిన అవసరం ఉంది.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 90 శాతం మహిళా టీచర్లు, గ్రాడ్యుయేట్లు బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. మహిళలు పిడికిలి బిగించి రేవంత్ సర్కారును నిలదీయాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# దక్షిణాధి ప్రాతినిధ్యం తగ్గించే కుట్రలు

రాష్ట్రాల్లో జనాభా ఏవిధంగా పెరుగుతుందో చూడాలన్నారు. జనాభా ప్రాతిపదికన కాకుండా ప్రో రేటా విధానంలో సీట్ల పెంపు చేపడితే యూపీలో ప్రస్తుతం ఉన్న 80 సీట్లు 120కి పెరుగతాయన్నారు. తమిళనాడులో 39 నుంచి 60కి మాత్రమే చేరుతాయని అభిప్రాయపడ్డారు. కేవలం దక్షిణాదిలోనే కాదని ఉత్తరాదిలోని పంజాబ్ వంటి రాష్ట్రాలకూ డీలిమిటేషన్ వల్ల నష్టం జరుగుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి బిమారీ రాష్ట్రాలకు మాత్రమే దీంతో లబ్ధి జరుగుతుందని తెలిపారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా పలువురు ముఖ్య నేతలను కలవనున్నారు. మరోవైపు.. 'ఇండియా టుడే' మీడియా సంస్థ నిర్వహించిన కాంక్లేవ్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ.. మీరు కన్ఫ్యూజ్ అయినట్టే మేము మూడు లక్షల కోట్లే అప్పు అనుకున్నాం.. కానీ లెక్కలు చూస్తే రూ.7 లక్షల కోట్లు అప్పు ఉందని అన్నారు. కేసీఆర్ మూడు లక్షల కోట్ల అప్పే అని చెప్పారన్నారు. తెలంగాణలో 21 వేల కోట్లు రైతులకు రుణమాఫీ.. మూడు నెలల్లో చేసింది తమ ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని వెల్లడించారు. సౌత్ ప్రాతినిధ్యం తగ్గించే పనిలో బీజేపీ ఉందని పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణకు సౌత్ ఇండియా ప్రజలు కట్టుబడి ఉన్నారు.. ఇప్పుడు జనాభా ప్రకారం నియోజక వర్గాల విభజన అంటే ఎలా..? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మోడీ జన గణన చేస్తున్నారు.. దాంట్లో కుల గణన కూడా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ అని తెలిపారు. ఇప్పుడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తాం అంటున్నామని చెప్పారు. మరోవైపు.. భాషను బలవంతంగా రుద్దొద్దని సూచించారు. ఎక్కువ మంది మాట్లాడే భాష హిందీ.. రెండో భాష తెలుగు అని చెప్పారు. సివిల్స్‌లో తెలుగుని తొలగించారని తెలిపారు. కాంగ్రెస్ కు యూత్ కాంగ్రెస్.. మహిళా కాంగ్రెస్ అనుబంధ సంఘాలు ఉన్నాయని వెల్లడించారు. కానీ మోడీకి ఈడీ, సీబీఐ, ఇన్‌కం టాక్సులు అనుబంధ సంఘాలని విమర్శించారు.కాంగ్రెస్ ప్రజాస్వామ్యం ఎక్కువ.. అద్వానీ, మురళీమనోహర్ జోషి లాంటి వాళ్లను పక్కన పెడితే సైలెంట్‌గా ఉన్నారు.. తమ పార్టీలో రాజ్యసభ సీటు ఒక్కసారి ఇవ్వకపోతే జంతర మంతర్ లో ధర్నా చేస్తారు.. అంత ప్రజాస్వామ్యం ఉంటుంది కాంగ్రెస్ పార్టీలోనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీజేపీలో అది సాధ్యమేనా అని అన్నారు. అదానీ 100 కోట్లు వెనక్కి ఇవ్వాలని పార్టీ చెప్పలేదు.. తాను భద్రాచలంలో రాముడి గుడి ఉందని చెప్పా.. మోడీ, అమిత్ షాలను పిలిచా ఇప్పటి వరకు రాలేదన్నారు. మరోవైపు.. హైదరాబాద్‌లో ఒలంపిక్స్ నిర్వహించండి అని తాను లేఖ రాశానని తెలిపారు. అహ్మదాబాద్ కంటే తమ దగ్గర ఇన్ఫాస్టక్చర్ ఎక్కువ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# సీఎం గారు.... ఇదేం పాలన?

అత్యంత కీలకం. కరోనా మహమ్మారి కాలంలో ప్రాణాలను ఫణంగా పెట్టి అందించిన సేవలు మరువలేనివి. దురదదృష్టమేమిటంటే... ఆనాటి నుండి నేటి వరకు వేతనాలు పెంచాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు.

పైగా మున్సిపల్ డ్రైవర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లకు చెల్లిస్తున్న వేతనాలను తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం దుర్మార్గం. భారతీయ జనతా పార్టీ పక్షాన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాం. ప్రతి ఏటా పెరిగే నిత్యావసర ధరలు, ఇతర ఖర్చులను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగుల జీత భత్యాలను పెంచడం పరిపాటి. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు పెంచకపోగా ఉన్న వేతనాల్లో భారీగా కోత విధించడం ఎంత వరకు సమంజసం?

ఇప్పటి వరకు శానిటరీ ఇన్ స్పెక్టర్లకు నెల వేతనం రూ.22 వేలు చెల్లిస్తుండగా, ఆ వేతనాన్ని రూ.16,600లకు తగ్గించడం దుర్మార్గం. అట్లాగే డ్రైవర్లకు సైతం ఇదే విధంగా కోత విధించడం ఎంత వరకు న్యాయం?

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో 30 వేల 955 మంది ఔట్ సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు. 2021 జూన్ 11న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ 30 శాతం మేరకు వేతనాలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. నాటి నుండి నేటి వరకు అంటే గత నాలుగేళ్లుగా వేతనాల పెంపు ఊసే లేదు. పైగా దాదాపు 3 వేల మంది శానిటరీ ఇన్ స్పెక్టర్లు, డ్రైవర్ల వేతనాల్లో ఏకంగా 25 శాతానికిపైగా కోత విధించడం కాంగ్రెస్ ప్రభుత్వ మతిలేని చర్యగా భావిస్తున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి అందుకు భిన్నంగా వ్యవహరించడం ఎంత వరకు సమంజసం?

ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 5 డీఏలు పెండింగ్ లో ఉన్నప్పటికీ వాటిని చెల్లించడం లేదు. జీపీఎఫ్ లో దాచుకున్న సొమ్మును కూడా డ్రా చేసుకోకుండా ఇబ్బంది పెడుతున్నారు. ఆఖరికి రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ ఇవ్వకుండా కాళ్ల చెప్పులరిగేలా ఆఫీసుల చుట్టూ తిప్పించుకుంటూ ఉద్యోగులను వేధిస్తున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పినా తీరు మారకపోవడం బాధాకరం. నేడు మున్సిపాలిటీల్లో పనిచేసే ఔట్ సోర్సింగ్ శానిటరీ ఇన్ స్పెక్టర్లు, డ్రైవర్ల వేతనాల్లో భారీగా కోత విధించడాన్ని చూస్తుంటే ఉద్యోగులు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బందిపట్ల కాంగ్రెస్ కు ఉన్న వ్యతిరేక భావం అర్థమవుతోంది. తెలంగాణ ప్రజలు విజులు. అన్నీ గమనిస్తున్నారు. తక్షణమే చేసిన పొరపాటును సరిదిద్దుకుని మున్సిపల్ డ్రైవర్లు, శానిటేషన్ వర్క్ ఇన్ స్పెక్టర్ల వేతనాలను సరిచేయడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో పనిచేసే ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బంది అందరికీ వేతనాలను పెంచాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

## ప్రభుత్వం ఆధ్వర్యంలో నేడు అఖిలపక్ష భేటీ

పెండింగ్ సమస్యలపై గళమెత్తేందుకు ఎంపిలు ఏకతాటిపై నడవాలని ప్రభుత్వం కోరుకుంటోంది. ఈక్రమంలో ప్రజాభవన్‌లో శనివారం అఖిలపక్ష ఎంపీల సమావేశం ఏర్పాటు చేసి, అన్ని పార్టీలకు ఆహ్వానం పంపించింది. కేంద్రంలో పెండింగ్ సమస్యల పరిష్కారం ఎంజెడాగా ఈ సమావేశం జరుగనుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. అలాగే కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌లకు ఆహ్వానం పంపారు. అలాగే తెలంగాణ ఎంపీలందరికీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు.అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలోనే నిర్ణయించారు. జానారెడ్డి, భట్టి విక్రమార్క నేతృత్వంలో కమిటీని వేసి ఈసమావేశాన్ని నిర్వహించి రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన వాటాలు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై అఖిలపక్షంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా కేబినెట్‌లో తీర్మానం చేయడంతో పాటు భట్టి, జానా నేతృత్వంలో కమిటీని కూడా వేసింది. వెంటనే రంగంలోకి దిగిన కమిటీ.. స్వయంగా అన్ని పార్టీలకు సంబంధించిన ఎంపీలకు భట్టి ఫోన్‌లు చేసి సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో ఆల్ పార్టీ ఎంపీల సమావేశం నిర్వహించనున్నారు. భట్టి, జానారెడ్డి నేతృత్వంలో జరుగనున్న ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి కూడా హాజరుకానున్నారు. బీజేపీకి సంబంధించిన ఎంపీలను కూడా సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. అందులో ప్రధానంగా కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు కూడా ఆహ్వానాన్ని పంపారు. స్వయంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి వారిని సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. పార్లమెంటులో తెలంగాణ నుంచి బిజెపికి 8, కాంగ్రెస్‌కు 8మంది లోక్‌సభ సభ్యులు ఉన్నారు. అలాగే ఎఐఎం నుంచి అసదుద్దీన్ ఒక్కరే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బిఆర్ఎస్‌కు కేవలం రాజ్యసభలో మాత్రమే సభ్యులు ఉన్నారు.

## తెలంగాణలో 21మంది ఐపీఎస్‌ల బదిలీ

**హైదరాబాద్,మార్చి7( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ అధికారులకు స్థాన చలనం కలిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బదిలీ ఐన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు ఉన్నారు. ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలకు సైతం స్థాన చలనం కల్పించారు. మిగిలిన 14 మంది ఎస్పీలను కూడా బదిలీ చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలంను నియమించారు. బదిలీ అయిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలం, అదనపు డీజీ (పర్సనల్)గా అనిల్ కుమార్. అలాగే ఎస్పీఎఫ్ డైరెక్టర్‌గా కూడా అదనపు బాధ్యతలు. సీఐడీ డీజీగా ఎం.శ్రీనివాసులు, వరంగల్ కమిషనర్‌గా సన్‌ప్రీత్ సింగ్, నిజామాబాద్ కమిషనర్‌గా సాయి చైతన్య, రామగుండం కమిషనర్‌గా అంబర్ కిషోర్, ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధు శర్మ, భువనగిరి డీసీపీగా అకాంక్ష యాదవ్, మహిళా భద్రతా విభాగం ఎస్పీగా చేతన, నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్, కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర, సంగారెడ్డి ఎస్పీగా పారితోష్ పంకజ్‌లు బదిలీ అయిన వారిలో ఉన్నారు.

# మహిళల సాధికారితకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి..)
అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించింది ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయం అన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం ఫ్రీ ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చాం అని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అభిప్రాయపడ్డారు. పది మందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారని సీతక్క చెప్పారు. ఇందిరా శక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, గ్రామీణ ప్రాంతాల్లో పౌల్ట్రీ, పాడి పశువుల పెంపకం వంటి వినూత్న పథకాలు ప్రారంభించామన్నారు. మహిళా సంఘాలకు వ్యాపారం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వము వడ్డీ లేకుండా రుణ సదుపాయం కల్పిస్తున్నామని వెల్లడించారు. 21 వేల కోట్లకు పైగా రుణాలిచ్చాం.. వడ్డీలు, చక్ర వడ్డీలు అప్పుల బాధకు కుటుంబాలు బలి కాకుండా వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వంలో మహిళలందరూ సంతోషంగా ఉన్నారని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళా సంఘం అంటే ఆర్థిక భద్రత, సామాజిక రక్షణ.. మహిళా సంఘంలో చేరడం వలన ఒక సామాజిక భద్రత ఉంటుందని మంత్రి సీతక్క తెలిపారు. అందుకే 60 ఏళ్లు దాటిన మహిళలకు మహిళా సంఘంలో చేర్చుకుంటున్నామన్నారు. మహిళలు చదువు మానేసి అనేక రకాల మానసిక వేదన గురైన సందర్భాలు ఉన్నాయి.. కాబట్టి 15 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల లోపు కూడా మహిళా సంఘంలో సభ్యులుగా చేర్చుకునే అవకాశం కల్పించామని చెప్పారు. మహిళా సంఘం సభ్యురాలుగా ఉండి ఏదైనా ప్రమాదంలో మృతి చెందితే వారికి 10 లక్షల ఇన్సూరెన్స్ లోన్ బీమా అందిస్తున్నామన్నారు. మహిళలు వంటగదికే పరిమితం కాకుండా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నామని సీతక్క తెలిపారు. అదానీ, అంబానీలకే పరిమితం అయిన సోలార్ విద్యుత్ ఎ÷-లాంట్లను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరి సోదరుడుగా అండగా ఉంటూ ప్రజా పాలన అందిస్తున్నారని వెల్లడించారు. మహిళలు ఏ బిజినెస్ పెట్టుకోవాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఒక సోదరుడుగా అండదండగా నిలబడి పనిచేస్తున్నారు.. మహిళలంతా ఈ ప్రభుత్వాన్ని దీవించండని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## క్యాబినెట్ కలహాలు- మంత్రుల వాగ్వాదాలు నేను చెప్పిందే జరిగింది

(మొదటి పేజీ తరువాయి..)
సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, అలాగే మంత్రులు పొంగులేటి, ఉత్తమ్ ల మధ్య వాగ్వాదాలు జరిగాయని మీడియాలో వార్తలు వచ్చాయనీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు,క్యాబినెటులో నాలుగు స్తంభాలాట నడుస్తోందని, మంత్రులంతా ఎవరికి వారే అన్నట్టుగా ఉన్నారని మొన్న నేను చెప్పినట్లుగానే నిన్న క్యాబినెట్ భేటీలో మంత్రుల ప్రవర్తన ఉన్నట్టు మీడియాలో వార్తలు వచ్చాయి. మంత్రులంతా సొంత ప్రయోజనాల కోసమే పని చేస్తున్నారు ,తప్ప రాష్ట్ర బాగు కోసం పనిచేయడం లేదని నిన్న క్యాబినెటు మీటింగులో ఇరిగేషన్ ప్రాజెక్టు అంచనాల పెంపు అంశంపై మంత్రుల మధ్య జరిగిన వాగ్వాదాలే నిదర్శనం అని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు ,బీఆర్ఎస్ సర్కారులో కేసిఆర్, కేటిఆర్, హరీష్ రావుల అసెంబ్లీ సెగ్మెంట్లు అయిన గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేటలకే నిధులు మళ్లిస్తున్నారని, కాంగ్రెస్ ఆరోపించాయి. ఇపుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ మాదిరే వ్యవహరిస్తోంది. మంత్రులంతా తమ సొంత సెగ్మెంట్ల కోసం, లేదంటే కమిషన్లు వచ్చే ప్రాజెక్టుల గురించే ఆలోచిస్తున్నారు తప్ప, సాగునీరు అందించే ప్రాజెక్టుల గురించి ఆలోచించడం లేదు. (ఉత్తర తెలంగాణకు మొండిచెయి వివక్ష - మంత్రి లేరు ప్రాజెక్ట్ ఇవ్వరు.)
సిఎం రేవంత్ రెడ్డి నారాయణ్ పేట-కొడంగల్ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు గురించి (Minister Ponguleti Raghava Company), దాని అంచనాల పెంపు గురించే ఆలోచిస్తున్నారు తప్ప, కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్లను పూర్తి చేసి ఎగువ ప్రాంతాలైన ఆదిలాబాద్, ఇతర జిల్లాలకు సాగునీరు అందించడంపై ఎందుకు దృష్టి పెట్టడం లేదని ప్రశ్నించారు,
కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పెండింగులో ఉన్న అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి, హరిత తెలంగాణను సాధించాలి కదా, మరి ఈ 15 నెలల కాలంలో రేవంత్ సర్కార్ ఎన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు,
ప్రాజెక్టుల విషయంలో సిఎం రేవంత్ రెడ్డికి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కు, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు మధ్య సమన్వయం లేదని తెలుస్తోంది. ఆర్థిక మంత్రి భట్టి పూర్తిగా కమిషన్ల మంత్రిగా మారిపోయినట్టు లోకం కోడై కూస్తోంది. ఆయనను అంతా 15 శాతం కమిషన్ల మంత్రి అంటున్నారు. బిల్లుల రిలీజ్ కు సంబంధించి ఒక పద్ధతి పాడు లేకుండా పోయిందని, కమిషన్లు ఇవ్వకుంటే ఎళ్ల తరబడిగా పెండింగులో ఉన్న బిల్లులు రిలీజ్ కావడం లేదని, కమిషన్లు ఇస్తే నెల రోజుల క్రితం పనులు పూర్తయిన వాటి బిల్లులు రిలీజ్ అవుతున్నాయనికాంట్రాక్టర్లంటున్నారు.ఇక మంత్రి పొంగులేటి కుటుంబానికి చెందిన రాఘవ(కొడంగల్- నారాయణపేట ) కనస్ట్రక్షన్ కంపెనీకే పలు ప్రాజెక్టుల టెండర్లు దక్కుతున్నాయని అనిరుధ్ రెడ్డి వంటి కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఆరోపిస్తున్నారు. మంత్రి పొంగులేటి హై కమాండు పెద్దలకు కప్పం కడుతూ ఇక్కడ ప్రాజెక్టులను దక్కించు కుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పొంగులేటి రెవెన్యూ మంత్రి కాదని, ఆయన భూ కబ్జాల శాఖ అని అనిరుధ్ రెడ్డి వంటి కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఆరోపిస్తున్నారు.
భూముల సెటిల్ మెంట్ కోసం 50% - 50% మంత్రి పొంగులేటి 50 శాతం వాటా అడుగుతున్నారని అనిరుధ్ రెడ్డి ఆరోపణలు చేసారు. పొంగులేటి 50 పర్సెంట్ మంత్రి అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే కామెంట్ చేస్తున్నారు.
మంత్రి పొంగులేటి తన కుటుంబానికి చెందిన రాఘవ కనస్ట్రక్షన్ కంపెనీకి నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన మొదటి ప్యాకేజీకి రూ.1,134 కోట్ల టెండరు దక్కింది. ఈ ప్యాకేజీ అంచనా వ్యయం కంటే సుమారు నాలుగు శాతం అధికంగా కోట్ చేసిందని, అసలింతకీ ఈ టెండర్ల ప్రక్రియ సజావుగా సాగిందా? లేదా? సాకేంతిక అంశాలను పరిశీలించారా? లేదా? వంటి అనుమానాలను కాంగ్రెస్ ఎమ్మెల్యేలే లేవనెత్తుతున్నారు. భట్టిని కమిషన్ల మంత్రి అని, పొంగులేటిని కబ్జాల మంత్రి అని కామెంట్ చేస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉత్తమ్ కుమార్ రెడ్డిని ప్యాకేజీల మంత్రి అని అంటున్నారు. ప్రాజెక్టులను ప్యాకేజీలుగా చేసి భారీగా వాటాలు తీసుకుంటున్నారనేది కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆరోపణ. 15 నెలల పాలనలో కాంగ్రెస్ సర్కార్, మంత్రులు అవినీతి ఊబిలోకూరుకుపోయారని, అందినకాడికి దోచుకోవాలనే విధానంలోనే పనిచేస్తున్నారని, అందుకే ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ప్రబలుతోందని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే వాపోతున్నారని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు,

# డీపీవోల కేడర్ క్రమబద్ధీకరణ ప్రతిపాదనకు ఆమోదం

తెలిపింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ప్రతిపాదనలకు సైతం ఆమోదం తెలిపింది. డీపీవోలు నేరుగా రిపోర్టు చేసేలా కేడర్‌లో మార్పులపై కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పౌరసేవలు నేరుగా ప్రజలకు అందేలా చూసేలా కేడర్‌లో మార్పులకు ఆమోదం ఇచ్చింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం, అజెండాలోని 14 అంశాలకు ఆమోదముద్ర వేసింది. ముఖ్యంగా పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో డీపీవోలకు నేరుగా రిపోర్టు చేసేలా కేడర్‌లో మార్పు చేర్పుల నిర్ణయానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.. కేడర్ రేషనలైజేషన్ పై ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించింది పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ.. పౌరసేవలు నేరుగా ప్రజలకు అందేలా చూసేలా కేడర్ లో మార్పు చేర్పులకు నిర్ణయం తీసుకున్నారు.. ఇక, ఏపీ ప్రైవేటు యూనివర్సిటీల చట్ట సవరణ బిల్లు 2025పై ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదనలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది..మరోవైపు, కుప్పం నియోజకవర్గంలో రూ.5 కోట్లతో డిజిటల్ హెల్త్ నెర్వ్ సెంటర్ ఏర్పాటుపై వైద్యారోగ్యశాఖ ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది.. సెంట్రల్ పూల్ లో 372 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల కోసం కేబినెట్ కు వైద్యారోగ్యశాఖ ప్రతిపాదనలు సమర్పించగా.. వాటికి ఆమోదముద్ర వేసింది.. పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేటలో ఎంఎస్ఎంఈ పార్క్ నిర్మాణం కోసం ఉచితంగా 27 ఎకరాల భూమి కేటాయించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. మరోవైపు, రాజమహేంద్రవరంలో వ్యవసాయ కళాశాల నిర్మాణానికి ఉచితంగా 10 ఎకరాల భూమి కేటాయింపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. గీతకులాలకు కేటాయించిన 335 మద్యం దుకాణాల్లో నాలుగు దుకాణాల్ని సొండి కులాల వారికి కేటాయిస్తూ చేసిన సవరణను ఆమోదించింది కేబినెట్ . 2024-29 ఏపీ టూరిజం ల్యాండ్ అలాట్మెంట్ పాలసీ ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. ప్రైవేటు వర్సిటీల చట్టసవరణ బిల్లుపై ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదనలకు ఆమోదం ఇచ్చింది. 372 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు వైద్యారోగ్యశాఖ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. రాజమహేంద్రవరంలో వ్యవసాయ కళాశాల ఉచిత భూ కేటాయింపు ప్రతిపాదనకు ఆమోదం ఇచ్చింది. రాజమహేంద్రవరం పాత రైల్వే హ్యావలాక్ బ్రిడ్జి అభివృద్ధికి 116 ఎకరాల కేటాయింపునకు ఆమోదం ఇచ్చారు. మద్యం దుకాణాల్లో సొండి కులాలకు 4 షాపులు కేటాయింపునకు ఆమోదం దక్కింది. 2024-29 టూరిజం ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీ ప్రతిపాదనలకు ఆమోదం ఇచ్చారు.

## తెలంగాణ రాష్ట్ర స్థాయి శ్రీ విశ్వావసు నామ ఉగాది పద్య మరియు వచన కవితల పోటీ

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చ్ 7 :**
అక్షర కళాభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ 31వ వార్షికోత్సవ మరియుశ్రీ విశ్వావసు నామ ఉగాదిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర స్థాయిలో "నేల తల్లిని కాపాడుదాం-సహజ వనరులను సంరక్షించుదాం"అను అంశంపై పద్య మరియు వచన కవితల పోటీని నిర్వహించి, విజేతలకు రాచకొండ పురస్కారం తో పాటు నగదు పారితోషికం అందజేయనున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య సంస్థ అధ్యక్షులు మోటే సత్తయ్య సంస్థ ప్రధాన కార్యదర్శి బడుగు శ్రీరాములు,తమ కవితలను 25 మార్చి 2025 వరకు అక్షర కళాభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ ఇంటి నెంబర్ 1-19/4 శ్రీ మార్కండేయ నగర్, చౌటుప్పల జిల్లా యాదాద్రి భువనగిరి చిరునామాకు పంపించ గలరు. వివరాలకు 9 8 4 8 1 7 5 5 0 3 ను సంప్రదించగలరు విజేతలకు శ్రీ విశ్వావసు ఉగాది కవి సమ్మేళనములో పురస్కారం అందజేయబడును అని శుక్రవారం రోజున పత్రిక ప్రకటనలో తెలిపారు .

## టి యు జేఏసీ జిల్లా కార్యదర్శిగా గట్టు సుధాకర్ నియామకం



**వెలుతురు న్యూస్ చౌటుప్పల్ మార్చ్ 7 :**
చౌటుప్పల్ మండల కేంద్రానికి చెందిన గట్టు సుధాకర్ ను టి యు జేఏసీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ శుక్రవారం జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ నియామక పత్రంను వలిగొండ మండల కేంద్రంలో శుక్రవారం రోజున అందజేశారు. ఈ కార్యక్రమంలో టియుజెఏసి నాయకులు పిట్టల విజయలక్ష్మి, కొత్త రామచందర్, రమేష్, లింగయ్య, కానుకుంట్ల పుష్ప, కోయగూర బాబు, యాదయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు

## రామన్నపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 7**
లయన్స్ క్లబ్ ద్వారా శుక్రవారం రోజున మండలంలోని వివిధ పాఠశాల విద్యార్థులకు జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ రామన్నపేట, జడ్.పి.హెచ్.ఎస్ వెల్లంకి హై స్కూల్, మరియు సిరిపురం హై స్కూల్ అదేవిధంగా దుబ్బాక, ఎన్నారం , కొమ్మాయిగూడెం, కక్కిరేణి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ను పంపిణీ చేయడం అయినది. ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ లయన్ యాపాల కృష్ణారెడ్డి. అధ్యక్షులు గుర్రం ఇంద్రసేనారెడ్డి, కార్యదర్శి బోయ గాలయ్య. కోశాధికారి డాక్టర్ పనకంటి భాస్కర రావు , ఎక్స్ జె డ్ సీ లు గుత్తా నర్సిరెడ్డి , బొడ్డు వెంకటేశం . ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మండల ఎంఈఓ గవ్వ జ్యోతి పాల్గొనడం జరిగింది. ఈ మెటీరియల్ దాత లు గుండపనేని వెంకటేశ్వరరావు మరియు గుర్రం ఇంద్రసేనారెడ్డి ఇవ్వడం జరిగింది.

## కక్కిరేణి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- **అన్ని రంగాల్లో మేమున్నామంటూ ముందుకొస్తున్న మహిళలు**

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 7**
గ్రామం కక్కిరేణి ప్రాథమిక పాఠశాలల లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ఉపాధ్యాయురాలు , అంగన్వాడి టీచర్స్ , ఆయాలకి మరియు పాఠశాల వంట సిబ్బంది కి తదితర మహిళా మణులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈసందర్భంగా ఈ కార్యక్రమన్ని నిర్వహించిన మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీముడి ఉపేందర్ జి మాట్లాడుతూ నేటి కాలంలో మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా ముందడుగు వేస్తున్నారని అయినప్పటికీ ఇంకా మహిళల పట్ల వివక్ష కొనసాగుతూనే ఉందని, దీనిని ఎదుర్కొని మహిళలు ముందుకు సాగాలని గృహత్యాలను నిరోధించాలని తెలంగాణ మహిళా యోధురానులైన ఆరుట్ల కమలాదేవి , చాకలి ఐలమ్మ రాణీ రుద్రమదేవి , సరోజినీ నాయుడు ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని మహిళలకి పురుషులు అన్ని రంగాల్లో సహకారం అందించాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చిల్లా ప్రేమలత పాల్గొని మాట్లాడుతూ అవనిలో సగం అవకాశాల్లో సగం అంటూ నేటి మహిళ అన్ని రంగాలలో పురుషుల కంటే దీటుగా రాణి స్తున్నారని , స్త్రీ లేకపోతే ఈ సృష్టి లేదని కాబట్టి స్త్రీ యొక్క గొప్పతనాన్ని , గౌరవాన్ని కాపాడుతూ మహిళలు వివిధ రంగాల్లో ముందుకు రావాలని కోరారు. మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు స్వర్ణలత , అంగన్వాడి ఉపాధ్యాయురాలు , ఉమా , సుధా , యశోద , మల్లిక అంగన్వాడి ఆయా అనసూయ , మధ్యాహ్న భోజన సిబ్బంది ధనలక్ష్మి , సుభద్ర ను ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.గణేష్ , కె .కృష్ణ , సామాజిక కార్యకర్త వేముల సైదులు తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.



## గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కి మరింత ఆదాయం చేకూరుస్తాం

- మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి



**వెలుతురు, అబ్దుల్లా పూర్ మెట్, మార్చి 7:**
బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయం లో శుక్రవారం ఏర్పాటు చేసిన పాలకవర్గం సమావేశంలో 2025 -26 కి సంబంధించిన బడ్జెట్ కి ఆమోదం.బడ్జెట్ ప్రతిపాదనలను తీర్మానం చేసి పై అధికారులకు పంపిన పాలకవర్గం,ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ 2025 -26 కి సంబంధించిన సంవత్సరానికి మార్కెట్ పాలకవర్గం హాజరై బడ్జెట్ కి ఆమోదముద్ర వేసి ప్రతిపాదనలను పై అధికారులకు పంపించామని అన్నారు.గడ్డి అన్నారం మార్కెట్ ను మరింత లాభాల బాట లో ఉంచుతామని అన్నారు.రైతు ని సంతోషంగా ఉంచడమే మా ధ్యేయం అన్నారు.వచ్చే మామిడి సీజన్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని అన్నారు.కనీస సదుపాయాలుకల్పిస్తామని ఇప్పటికే అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి రైతులకు వర్తకులకు సమన్వయము ఉండేలా చూస్తున్నామని అన్నారు.కోహెడ మార్కెట్ కి సంబంధించి ప్రభుత్వ అనుమతుల కోసం ఎదురు చూస్తున్నామని.ప్రాజెక్ట్ డీపీఆర్ ఇప్పటికే పూర్తి అయ్యిందని.పాలన పరంగా అనుమతులు రాగానే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు లతో శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బాస్కర చారి.మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్. పాలకవర్గం సభ్యులు బండి మధుసూదన్ రావు.రఘుపతి రెడ్డి.జైపాల్ రెడ్డి. అంజయ్య. లక్ష్మి.నరసింహ.గోవర్ధన్ రెడ్డి.నవరాజ్.గణేశ్ నాయక్.మచ్చెందర్ రెడ్డి.వెంకటేశ్వర్లు గుప్తా.ఇబ్రహీం తో పాటు మార్కెట్ కమిటీ అధికారులు హర్ష..రాజ్ కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి..

- కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..



**కూకట్ పల్లి మార్చి 7 వెలుతురు:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో పిజేర్ నగర్ యువశక్తి మహిళా మండలి హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పిటల్స్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై వైద్య పరీక్షల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా సుమారు 200 మందికి పైగా పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వారికి మందులు అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలందరు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య నిపుణులు అందిస్తున్న సలహాలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. వైద్య శిబిరం నిర్వహించిన మహిళా మండలికి, హాస్పిటల్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, పాండుగౌడ్, జి.రవి, పోశెట్టిగౌడ్, మహిళా మండలి అధ్యక్షురాలు డి.గణిత, హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షుడు విజయ్ కుమార్, ఫణి కుమార్, జోహార్ సింగ్, రవి, మాధురి, సరిత, వాసంతి, ధనలక్ష్మి, షామిలి, నాగమణి, స్వప్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి జన్మదిన వేడుకలు...

- **అనాధ చిన్నారులకు ఫ్యాన్ లు విరాళంగా అందించిన కార్పొరేటర్...**



**కూకట్ పల్లి మార్చి 7 వెలుతురు:**
వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె నివాసంలో నాయ శ్రీ ఫౌండేషన్ అనాధ చిన్నారులు, స్థానిక నాయకులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల సమక్షంలో ఆమె కేకు కట్ చేశారు. అనంతరం నాయశ్రీ ఫౌండేషన్ చిన్నారులకు ఫ్యాన్లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నయశ్రీ ఫౌండేషన్ అనాధ చిన్నారులతో తన జన్మదినం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఫౌండేషన్ వారు అనాధ పిల్లలను చేరదీసి దాతల సహకారంతో చిన్నారులను స్కూల్లో చేర్పించి చదివించి సొంత కుటుంబ సభ్యుల లాగా చిన్నారులను చూసుకుంటున్నందుకు వారిని అభినందించారు. ఈ నేపథ్యంలో చిన్నారులకు ఫ్యాన్లు అవసరం ఉన్నాయని తెలపడంతో వారికి ఫ్యాన్లను విరాళంగా అందజేసినట్లు తెలిపారు.

## కార్పొరేటర్ రోజా దేవి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పురేందర్ రెడ్డి...



**కూకట్ పల్లి మార్చి 7 వెలుతురు:**
వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వెల్ఫేర్ సభ్యులు శుక్రవారం ఆమె జన్మదిన వేడుకలకు హాజరై కార్పొరేటర్ రోజా దేవి ఘనంగా శాలువాతో సత్కరించి మిఠాయి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పురేందర్ రెడ్డి మాట్లాడుతూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా వర్ధిల్లాలని, ప్రజాసేవే లక్ష్యంగా ఇక ముందు కూడా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామచంద్ర రావు, కమిటీ సభ్యులు ఎస్ శ్రీధర్ రావు, జి. ప్రసాద్, సూర్యనారాయణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## పల్లివాడ ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం!!



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 7**
గ్రామం పల్లివాడ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం రోజు విద్యార్థులే ఉపాధ్యాయులయ్యి ఎమ్మెల్యే ,కలెక్టర్, , ఎంపీడీవో ,డీఈవో, ఎంఈఓ టీచర్లుగా మారి ఒకరోజు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తమ పాలనా దక్షతలను చాటి అబ్బురపరిచారు. కలెక్టరుగా అక్షిత, ఎమ్మెల్యే గా చరణ్, హెడ్మాస్టర్ గా సీతు, డీఈవో గా శివమణి సమస్యలపై చర్చించి తోటి టీచర్లకు సూచనలందించారు. అనంతరం ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధారాణి మాట్లాడుతూ, ఈ దేశం భవిష్యత్తు నిర్మించడంలో నేటి విద్యార్థులు రేపటి పౌరులయిన మీరందరూ జన్మ భూమికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఘూసీరాం, రఘురాంరెడ్డి, పాల్వంచ హరికిషన్, జయశ్రీ, నిర్మలదేవి, కృష్ణయ్య, భూపాల్, లలిత, మధుబాబు, విద్యా వాలంటీర్లు, పాఠశాల సిబ్బంది విద్యారులు తదితరులు పాల్గొన్నారు. రామన్నపేట ఎంపీడీవో యాకూబ్ నాయక్ పల్లివాడ పాఠశాలను సందర్శించి వంట ఏజెన్సీలందించే మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి అనంతరం విద్యార్థి ఉపాధ్యాయులను కూడా అభినందించారు. వీరివెంట ఎంపీ ఓ రవూఫ్ అలీ, ఏపీవో వెంకన్న, కార్యదర్శి శిరీష ఉన్నారు.

## చౌటుప్పల్ లో ఎలిమినేటి మాధవరెడ్డి వర్ధంతికి ఘన నివాళులు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్, మార్చ్ 7 :**
ఎలిమినేటి మాధవరెడ్డి వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ బస్టాండ్ ఆవరణలోని మాధవరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, ఎడ్ల మహేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, నల్ల అంజయ్య, ఉదరి నరసింహ,నల్ల గణేష్, రఘునందన్ రెడ్డి, నరహరి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ శ్రేణుల మధ్య ఎలిమినేటి మాధవరెడ్డి25 వ వర్ధంతి వేడుకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 7**
వెల్లంకి గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హొం శాఖ మంత్రివర్యులు భువనగిరి ముద్దుబిడ్డ ఎలిమినేటి మాధవ్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించారు. అతను రాష్ట్రానికి చేసిన సేవలు ముఖ్యంగా యాదాద్రి జిల్లాకు అందులో మనం వెల్లంకి గ్రామానికి చేసిన సేవలు ఎంతో గర్వకారణం .పాఠశాలలు, వాటర్ ట్యాంకులు, సిసి రోడ్లు, సామాన్య ప్రజలకు భూములు ఇప్పించడం, ఇండ్ల నిర్మాణానికి సహకరించడం ఇలాంటివి ఎన్నెన్నో పనులు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప నాయకుడు.ఎలిమినేటి మాధవరెడ్డి వర్ధంతి సందర్భంగా వెల్లంకి గ్రామంలో నివాళులర్పించి మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ, మాధవ రెడ్డి లాంటి నాయకుని కోల్పోవడం చాలా బాధాకరం వారిని స్మరించుకుంటూ నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పోసిపోయిన నర్సింహా, గంజి రంగయ్య, కాత్రేగు సంజీవ్, పోచబోయిన మల్లేష్ నకిరేకంటి గణేష్, తాటిపాముల రాజు, కూర్మ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హాఫ్ సారీ ఫంక్షన్ లో పాల్గొన్న జహీరాబాద్ మండల బిఆర్ఎస్ నాయకులు....

**జహీరాబాద్ వెలుతురు మార్చి 07:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని గ్రీన్ ఇండియా అసోసియేషన్ కాలనీ లో మమతా వినాయక్ రెడ్డి ల కూతురు భాగ్యశ్రీ హాఫ్ సారీ ఫంక్షన్ లో జహీరాబాద్ మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు తట్టు నారాయణ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో ప్యాక్స్ చైర్మన్ మచ్చేందర్, మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, శేఖపూర్ తాజా మాజీ సర్పంచ్ చిన్నా రెడ్డి, నాయకులు దత్తు రెడ్డి ,భీమ్ రావ్ రాథోడ్, పిజి శంకర్, మోహన్ రాథోడ్, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 7**
గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విమెన్ ఎంపవర్మెంట్ సెల్, జాతీయ సేవా పథకం మరియు స్టాప్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ అధ్యాపకులను, సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, అనేక సవాళ్లను ఎదుర్కొని ధైర్యంగా నడవాలని పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ జహీదా బేగం విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ, తన జీవితంలో అనేక కష్టనష్టాలు ఎదురైనా ఈ స్థాయికి చేరుకోవడానికి తన తండ్రి ప్రోత్సాహం ఎంతో ఉందని పేర్కొన్నారు. తన తండ్రి కోరిక మేరకు గిన్నిస్ బుక్ రికార్డులో స్థానం సంపాదించానని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తిని విద్యార్థులు తీసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ జి సునీత మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, తమకు చేయూతనిస్తే ఇంకా బాగా పనిచేస్తామని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్త్రీలు ఎక్కడ పూజించబడతారో అక్కడ దేవతలు సంచరిస్తారని కావున మహిళలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. చరిత్ర అధ్యాపకులు డాక్టర్ కిషన్ తెలుగు ఉపన్యాసకులు డాక్టర్ కృష్ణ కౌండిన్య అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కళాశాల ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ జే. చిన్నబాబు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎం రవీందర్ రావు , డాక్టర్ లక్ష్మీ నీలిమ, డాక్టర్ బ్రహ్మం, డాక్టర్ రాచమల్లు శ్రీను, శ్రీనివాసులు , నరేష్, యాదగిరి, ఆంజనేయులు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మండలంలోని వివిధ గ్రామాల లో నర్సరీ చెట్లను పర్యవేక్షించిన అధికారులు



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 7**
మండలంలోని పల్లివాడ, మునిపంపుల గ్రామాలలో ఉపాధి హామీ పథకం పనులు నీటి నిల్వ కుంట (వాటర్ హార్వెస్టింగ్ పాండ్), నర్సరీలు మరియు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించినారు. మొదటగా పల్లివాడ గ్రామంలో ఉపాధి హామీ పథకం లో జరుగుతున్న నీటి నిల్వ కుంట పని దగ్గర కూలీలతో, మాట్లాడుతూ, ప్రస్తుతం వేసవికాలం దృష్ట్యా కూలీలు ఉదయం తొందరగా పని దగ్గరకు వచ్చి ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేసి అధిక కూలి పొందాలన్నారు. వేసవికాలంలో కూలీలకు తాగునీరు, నీడ కొరకు షెడ్ మరియు ప్రథమ చికిత్స కోసం ఫస్ట్ ఎయిడ్ బాక్స్ వెంటనే ఏర్పాటు చేయాలని, పంచాయతీ కార్యదర్శిని ఆదేశించినారు. తదుపరి గ్రామంలోని నర్సరీని పరిశీలించి ప్రైమరీ బెడ్లలో మరియు నర్సరీ నందు పెరుగుతున్న మొక్కల ఎదుగుదలను పరిశీలించి సిబ్బందిని ప్రశంశిచినారు. తదుపరి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, అని పరిశీలించినారు. తధానంతరం మునిపంపుల గ్రామంలోని నర్సరీని పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ రావుఫ్ అలీ, ఏపీఓ వెంకన్న,టెక్నికల్ అసిస్టెంట్లు సుచరిత, మధు



పంచాయతీ కార్యదర్శిలు శిరీష,మహేష్ ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ సర్మనీ

**సంస్థాన్ నారాయణపురం వెలుతురు మార్చ్ 07:**
సంస్థాన్ నారాయణపురం పట్టణ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల యందు చిన్నారి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్మని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, పాఠశాల చైర్పర్సన్ శ్రీ బండి వీణా అనిల్ కుమార్ రెడ్డి గారు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రీ ప్రైమరీ విద్యను పూర్తి చేసుకొని ఒకటవ తరగతి లోకి విచ్చేస్తున్న విద్యార్థులకు మరియు ఐదవ తరగతి పూర్తిచేసుకుని ఆరవ తరగతి లోకి అడుగిడుతున్న విద్యార్థి విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లును , అదేవిధంగా క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు






ఈ బహుమతులను, సర్టిఫికెట్లను స్థానిక పెద్దలు జెక్కిడి మధు సూదన్ రెడ్డి, మరియు జెక్కిడి సుదర్శన్ రెడ్డి గారల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనిల్ రెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీ సలహాదారు శ్రీ బండి అనిల్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి విద్యార్థులకు కూడా ఉన్నత స్థాయి విద్యనందించాలనే లక్ష్యంతో గ్రీన్ గ్రోవ్ సంస్థలు పనిచేస్తున్నాయని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ లక్ష్మి గారు , మురళి గారు, మౌనిక గారు స్వప్న రెడ్డి గారు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 7**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా సీనియర్ సివిల్ జడ్జి ఎం ఉషశ్రీ . మరియు జూనియర్ సివిల్ జడ్జి ఎస్ శిరీష, ని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు తమ హక్కులను వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా సమాజంలో మహిళ యొక్క స్త్రీ గొప్పతనాన్ని కొనియాడారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు ఉండాలని కోరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఏ మజీద్ , సీనియర్ న్యాయవాదులు జినుకల ప్రభాకర్, ఉయ్యాల హనుమంత్ గౌడ్, కే రామదాసు, అశోక్ ,నగర కంటి మొగులయ్య ,మామిడి వెంకట్ రెడ్డి , యాదాసు యాదయ్య , మామిడి వెంకటరెడ్డి , జనుకల సాయిరాం, అమనుల ఖాన్ , దంతూరి సత్తయ్య , చుక్క శ్రవణ్ కుమార్, నోముల స్వామి, నూతి రమేష్ , కోర్టు సూపరింటెంట్స్ మరియు సిబ్బంది మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

- రజక వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆమనగంటి స్వామి



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 7**
రజక వృత్తిదారుల సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆర్థికంగా,సామాజికంగా, రాజకీయంగా వెనుకబాటుకు గురైన రజకుల సమస్యలను పరిష్కరించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆవనగంటి స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సూరారం,తుర్కపల్లి, బాచుపల్లి గ్రామాల్లో రజక వృత్తిదారుల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, రజకుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని అన్నారు.ఇప్పటికీ అన్ని రంగాల్లో రజకులు వెనుకబాటు గురయ్యారని కావున ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల్లో రజకులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో మొదటి ప్రాధాన్యం కల్పించాలని, ప్రతి గ్రామానికి సొసైటీ భవనం నిర్మించి,50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న రజకులకు పెన్షన్ అందివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పొన్నం ఉప్పలయ్య, తుర్కపల్లి గ్రామ నాయకులు బాసాని శ్రీనివాసులు, కొండ్రాతి వెంకటయ్య, బాసాని మల్లయ్య, బాసాని దామోదర్, కొండ్రాతి చిన్నరాములు, సూరారం గ్రామ రజక సభ్యులు మర్రిపెల్లి బాలయ్య, మర్రిపెల్లి మత్స్యగిరి, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేది విద్యాలయాలే..

- అమ్మానాన్న అనాథల పుణ్యక్షేత్రం వ్యవస్థాపకుడు గట్టు శంకర్

**సంస్థాన్ నారాయణపురం వెలుతురు మార్చ్ 07:**
పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేది విద్యాలయాలేనని వాటిని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అమ్మానాన్న అనాథల పుణ్యక్షేత్రం వ్యవస్థాపకుడు గట్టు శంకర్ తెలిపారు. సంస్థాన్ నారాయణపురం లోని బాలుర ప్రాథమిక పాఠశాలకు రూ. 21000 విలువైన కుర్చీలు బల్లలు, బీరువాలను ఆయన ఎంఈఓ గోలి శ్రీనివాస్ తో కలిసి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా గట్టు శంకర్ మాట్లాడుతూ, తాను చిన్నతనంలో ఈ పాఠశాలలోనే చదువుకున్నారని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులను క్రమశిక్షణ



గల పౌరులుగా ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. ఈ గ్రామ భవిష్యత్తు ఇక్కడి పాఠశాలల్లో చదివే విద్యార్థులపై ఆధారపడి ఉందని తెలిపారు. తల్లిదండ్రులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు బాధ్యత తీసుకుంటే ఈ పాఠశాల అభివృద్ధికి తాను సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. మండల విద్యాధికారి గోలి శ్రీనివాస్ మాట్లాడుతూ, మానవసేవయే మాధవసేవ అన్నారు. విద్యా దానం అన్నింటికంటే గొప్పదని చెప్పారు. దేవుడు ఎక్కడో ఉండడని మన మధ్యన సేవ చేసే దయామయుల రూపంలో ఉంటాడని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వంతో పాటుగా దాతలు సహకార అందించాలని కోరారు. 600 మంది అనాథలను చేరదీసి వారికి ఆశ్రయం కల్పిస్తున్న గట్టు శంకర్ తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి ముందుకు వచ్చినందుకు అభినందనలు తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ రమేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసిన ఎంతోమంది నేడు గొప్ప స్థానాల్లో ఉన్నారని తెలిపారు. చిన్నతనం నుంచి విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలని అన్నారు. దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని, గ్రామాల అభివృద్ధికి పాఠశాలలే మూలమని వివరించారు. తమ పాఠశాలకు సహకారం అందించినందుకు ప్రధానోపాధ్యాయుడు మాధవరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు ధనమ్మ, అనిత, స్వాతి, గని తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ అదొక లౌ..ల పార్టీ

● మహిపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 7:**
అధికార కాంగ్రెస్ పార్టీ ఒక లౌ" ల పార్టీ అని హేళన మాట్లాడిన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు,మీరు అధికార కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు కదా సార్ అంటూ ఆయన ను కలిసిన పలువురు తో మాట్లాడుతూ నేను కాంగ్రెస్ అధికార పార్టీ కాదు పక్కా బీఆర్ఎస్ పార్టీ.అధికార కాంగ్రెస్ పార్టీ అదొక లౌలిల పార్టీ అని చెప్పారు, కాగా ఎ మ్మెల్యే మహిపాల్ రెడ్డి ని ప్యారా నగర్ డంప్ యార్డ్ విషయంలో కలిశారు, ఈ సందర్భంగా పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలవడానికి వచ్చిన భాదితులు మాట్లాడుతూ మీరు అధికార పార్టీలో ఉన్నారని చెప్పుకోవడానికి రాలేకపోయాం అన్న భాదితులుదీంతో మహిపాల్ రెడ్డి వారితో మాట్లాడారు,నేను కాంగ్రెస్ అధికార పార్టీ కాదు పక్కా బీఆర్ఎస్ పార్టీ.. కాంగ్రెస్ అదొక లౌలిల పార్టీ అన్న గూడెం మహిపాల్ రెడ్డి దీంతో వారు ఒక్క సారిగా ఖంగు తిన్నారు, అయితే ఆయన ఏ పార్టీ లో ఉంటే తమకు అవసరం లేదని తమ ప్యారా నగర్ డంపింగ్ యార్డు విషయమే ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని కలిసినట్లుగా చెబుతున్నారు, అయితే ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వాఖ్యలపై మాత్రం ఎలాంటి గందరగోళం జరుగుతుందోనన్న చర్చ జరుగుతోంది.

# కడుపు నిండా కాదు మనసు నిండా భోజనం పెట్టారు

● భక్త మార్కండేయ దేవాలయం వద్ద భక్తుల మాట



**వెలుతురు నారాయణఖేడ్ మార్చ్ 07 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ వెంకటాపూర్ చౌరస్తా వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ భక్త మార్కండేయ మహాదేవాలయ ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో రోజా పాటు ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఇందులో భాగంగా సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమము పలువురిని ఆకట్టుకుంది. ప్రతిరోజు కింద కూర్చో బెట్టి వేలాదిమందికి నాలుగు రోజులపాటు భక్తులకి రెండు స్వీట్లు,రెండు కరీలు, సాంబారు,మజ్జిగతో ప్రతిష్ట రోజు రోజు దాదాపు 4000 మంది భక్తులకు భోజనంతోపాటు పోలెలు పెట్టడంతో భక్తులు నిర్వాహకులకు,వంట వ్యవస్థ నిర్వహించిన మాస్టారు సోమ సిద్దు తుల్జా భవాని హోటల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.
ఇంత సాంప్రదాయ పద్ధతిన భోజన వ్యవస్థ నిర్వహించినందుకు రంగంపేట పీఠాధిపతులు మాధవానంద సరస్వతి ఆలయ నిర్వాహ కమిటీని,నారాయణఖేడ్ పద్మశాలి సంఘం వారిని ప్రత్యేకంగా అభినందించారు.

# కనీస వేతననాలను పెంచకుంటే ఉద్యమం ఉధృతం



**జహీరాబాద్ వెలుతురు మార్చి 07:**
రాష్ట్రంలో అమలు అవుతున్న కనీస వేతనాలు పెరుగుతున్న ధరలతో సరిపోక కార్మికులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే పెరిగిన ధరలకు అనుగుణంగా కనీసం 26,000 పెంచాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ అన్నారు. శుక్రవారం ఈ సమస్య పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో జహీరాబాద్ ఆర్డీవో కార్యాలయం ముట్టడించడం జరిగింది. ఈ సందర్భంగా మైపాల్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకనుగుణంగా కనీస వేతనం సరిపోక పెద్ద ఎత్తున కార్మికులు ఇబ్బందులకు గురవుతున్న కార్మికులు కనీస వేతనాలు పెంచకపోవడం సరైనది కాదని, 11సంవత్సరాలు అయినా కనీసం పాత జీవో ల స్థానంలో కొత్త జీవో లను కూడా ఇవ్వడం లేదని, కేవలం ప్రభుత్వాలు పెట్టుబడిదారులు, పారిశ్రామిక వేత్తల కోసం కార్మికులను మోసం చేయడం సిగ్గుచేటనీ, సరైన పద్ధతి కాదని అన్నారు.

# అత్యాచారం చేసి...హత్యా యత్నం చేసిన దుండగున్ని శిక్షించాలి

-సీఐటీయూ సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్



**జహీరాబాద్ వెలుతురు మార్చి 07:**
జగిత్యాల జిల్లా లో ఆషా వర్కర్ పై అత్యాచారాన్ని నిరసిస్తూ శుక్రవారం జహీరాబాద్ లో సీఐటీయూ సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ ఆధ్వర్యంలో దుండగుని దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు, మహిళా కార్మికులకు రోజు రోజుకు రక్షణ లేకుండా పోతోందని, అందులోనూ ఆషా వర్కర్లు రాత్రింబవళ్ళు తిరగాల్సి వస్తుందని, అక్కడ కూడా ఆ ఆషా వర్కర్ డ్యూటీ చేసి వెళు తున్నప్పుడే ఘటన జరిగిందనీ, దుండగున్ని అక్కడ పోలీసు లు అరెస్టు చేసి శిక్షించకుండా కాలయాపన చేయడం సరైంది కాదని అన్నారు. తక్షణమే దుండగున్ని శిక్షించి, ఆషా వర్కర్ ను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# కల్లుగీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్ లో 5 వేల కోట్లు కేటాయించండి

● మేకపోతుల వెంకటరమణ కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు



**జనగామ జిల్లా వెలుతురు మార్చి 07:**
తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 2025-26 బడ్జెట్ లో 5 వేల కోట్ల కేటాయించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున జనగామ లోనీ సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నీరా కేఫ్ ను టాడి కార్పొరేషన్ కు అప్పగించడం , ట్యాంక్ బండ్ పై సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు, గౌడ ఆత్మగౌరవ భవనం నిర్మాణం పై గౌరవ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ప్రకటించిన దాన్ని స్వాగతిస్తున్నామని, త్వరగా అమలు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కల్లుగీత కార్మికుల సమస్యల పట్ల కూడా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని అన్నారు. వృత్తిలో ప్రమాదానికి గురైన వారికి సంవత్సరం నుండి ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్‌గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని అన్నారు. ప్రమాదం జరిగిన వారికి టాడి కార్పొరేషన్ నుండి గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్థిక సహాయం అందించేవారు. మరణించిన వారి కుటుంబాలకు 25,000 దెబ్బలు తగిలిన వారికి 15,000లు . కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఇవ్వడం లేదు. వీటిని వెంటనే ఇవ్వాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా 9 నెలల క్రితం ప్రారంభించిన సేఫ్టీ కిట్ ల పంపిణీ 20 వేలు మాత్రమే అయ్యాయి. బడ్జెట్ సరిగా ఇవ్వకపోవడంతో ఇది నత్త నడక నడుస్తుంది. వృత్తి చేసే అందరికీ త్వరగా పంపిణీ చేయాలి అన్నారు. సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ జిల్లాలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని అన్నారు. కాటమయ్య రక్షణ కవచం జిల్లాలో ఇప్పటివరకు 680 మాత్రమే ఇచ్చారని మిగతా వృత్తి చేసే10,500 మందికి వెంటనే ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో చెప్పిన విధంగా జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి, జిల్లా కమిటీ సభ్యులు వద్లకొండ వెంకటేష్ ,పరిధిల భాస్కర్, మార్క ఉపేందర్, బాల్నే రాజయ్య, కుర్ర రాజు ,తదితరులు పాల్గొన్నారు.

# గో ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు



**జహీరాబాద్ వెలుతురు మార్చి 07:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం సత్వార్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు, ఉర్దూ మీడియం విద్యార్థులకు ప్రస్తుతం నడుస్తున్న మహిళలపై లైంగిక వేధింపులు, అక్రమాలపై అవగాహన సదస్సు నిర్వహించి విద్యార్థులకు చట్టాలపై, సమాజంలో నడుస్తున్న అక్రమాలపై , ఎలాంటి సమయంలో ఎలాంటి నంబర్ కి కాల్ చేయాలి ఇవన్నీ వివరాలు గో ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహనా కల్పించారు. ఇందులో ముఖ్యంగా గోండియా సభ్యులు, స్కూల్ హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు, గ్రామ మాజీ సర్పంచ్, గ్రామస్తులు సత్వార్ లో గో ఇండియ ట్రస్ట్ సంస్థ వారు, గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉర్దు పాఠశాలలో సురక్షిత గ్రామంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం గో ఇండియా సిబ్బంది మాట్లాడుతూ ప్రస్తుతం, బాల్య వివాహాలు, బాల కార్మికులు, మానవ అక్రమ రవాణా, ప్రేమ ప్రలోభాలతో మిస్సింగ్ కేసులు, కిడ్నాప్ కేసులు, గంజాయి, ఇతర అలవాట్లకు లోనవ్వడం, అవయవ దోపిడి, ఫోక్స్ కేసులు, గృహహింస కేసులు, నవెూదవుతం న్నాయంని తెలిపారు, వీటి వలన అమ్మాయిలను, మహిళలను అక్రమ రవాణా చేసి వ్యభిచార గృహాల్లోకి అమ్మి వేస్తున్నారని, అబ్బాయిలను కర్మాగారాలు, బాల కార్మికులుగా మారుస్తున్నారని తెలిపారు. వీటి నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. ఈ ప్రమాదాలకు బయట వాళ్ళు కాకుండా తెలిసిన వారే నమ్మించి మోసం చేస్తున్నారన్నారు. కావున ప్రతీ గ్రామంలో తల్లిదండ్రులు, బాల బాలికలు ఏ విధంగా అవగాహన కలిగి ఉండాలనేది గుర్తించాలన్నారు. బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా లేని గ్రామాలే సురక్షిత గ్రామాలన్నారు. మై ఛాయిస్ ఫౌండేషన్ వారి సహకారంతో ఉచితంగా కామిక్ బుక్స్ అందజేశారు, ఆపత్కాలంలో 100, 1098, 181, 18004198588 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గో ఇండియా సిబ్బంది పాఠశాల హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు , గ్రామ మాజీ సర్పంచ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# జనహిత అన్నపూర్ణ 317 వ అన్నదాన కార్యక్రమం

*కీ.శే. గొడిసెల లక్ష్మయ్య 25 వ వర్ధంతి సందర్భంగా అన్నదానం*

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 07**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లోని కంటా చౌరస్తా వద్ద శుక్రవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 317 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ రోజు 317 వ సారి దాతల కోరిక మేరకు దాత కీ.శే. గొడిసెల లక్ష్మయ్య 25 వ వర్ధంతి సందర్భంగా జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు కుమారుడు కోడలు గొడిసెల చందు (మురళి)-సుమ దంపతులు, మనుమరాలు మన్విో, మనుమడు హర్ష, కుటుంబ సభ్యులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి



తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు గొడిసెల చందు(మురళి)-సుమ దంపతులు, మన్విో, హర్ష, జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, కార్యవర్గ సభ్యులు పెద్ది వినయ్ కుమార్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ సోషల్ మీడియా సంగమం 9న




**కరీంనగర్ వెలుతురు మార్చి 07:**
కరీంనగర్ సమాచార భారతి ఆధ్వర్యంలో మార్చి 9, ఆదివారం రోజున కోతి రాంపూర్ లోని పాండురంగ ఫంక్షన్ హాలు లో సోషల్ మీడియా సంగమం కార్యక్రమం ఉంటుందని సమాచార భారతి బాధ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. సోషల్ మీడియాలో వివిధ ఫ్లాట్ ఫాం యూట్యూబ్, ఫేస్ బుక్, ఎక్స్ ట్విట్టర్, కూ, ఇంస్టాగ్రామ్ , బ్లాగ్స్, వాట్సాప్ ఇతర సమాచార సైట్స్ లలో దేశం, ధర్మం, సమాజంలోని మంచిని పంచడం కోసం పని చేస్తూ జాతీయ భావజాలం గలిగిన సోషల్ మీడియా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, స్పీకర్స్ గా సమాచార భారతి జాయింట్ సెక్రటరీ వి. ప్రదీప్ కుమార్ , జర్నలిస్టు నవత హాజరవుతారని తెలిపారు. ప్రోగ్రాంలో పాల్గొనడానికి రిజిస్ట్రేషన్ కోసం https://forms.gle/WHC4bNyUcqywJnqH8 లింకు ద్వారా చేరవచ్చని తెలిపారు.రిజిస్ట్రేషన్ పూర్తి అయిన తర్వాత కార్యక్రమం సంబంధించిన మిగతా వివరాల కోసం వాట్సప్ లింకు ద్వారా https://chat.whatsapp.com/ KMS96dV5ean6FwA9wXo15H చేరవచ్చని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం పురాణం రాము, సెల్ నెంబర్ 9490513533, గీకురు శ్రీనివాస్, సెల్ నెంబర్ 9985482292 లలో సంప్రదించాలని సూచించారు.




# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను సందర్శించిన ఏఆర్ డీసీపీ భాస్కర్ ఐపిఎస్.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 07**
మంచిర్యాల పట్టణంలో ఉన్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షా కేంద్రాలు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లు, ఇతర పరీక్షా కేంద్రాలను సందర్శించిన మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్.. ఈ సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తున్న అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. పేపర్ ఎస్కార్ట్ ఉన్న సిబ్బంది క్వశ్చన్ పేపర్ తీసుకొని వచ్చేటప్పుడు, ఆన్సర్ పేపర్లు తీసుకొని వెళ్లేటప్పుడు ఎస్కార్ట్ ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. ఎగ్జామ్ సెంటర్ చుట్టూ పరిసర ప్రాంతాలను కూడా గమనిస్తూ ఉండాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 %దీమీూ% సెక్షన్ అమల్లో ఉందని తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం మంచిర్యాల జోన్ పరధిలో ఉన్న కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డీసీపీ తో పాటు మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, ఉన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి

**- కాజీపేట సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 07**
ఫోటోలో కనబడుతున్న గుర్తుతెలియని మగ వ్యక్తి వయసు అందాజా 45 నుంచి 50 సంవత్సరాలు ఉంటుంది ఇతను కాసిపేటలోని దేవాపూర్ వెళ్లే %దీ% దారి పక్కన ఆటో స్టాండ్ దగ్గరలో చనిపోయి ఉన్నాడు ఇతని గురించి ఎవరికైనా తెలిస్తే ఈ క్రింది నెంబర్ కి తెలియజేయగలరన్నారు.కాసిపేట్ ఎస్సై 87126 56571



## అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

- ఎమ్మెల్యే పాయల శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు మార్చి 07:**
మున్సిపల్ అధికారులకు అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు శుక్రవారం మున్సిపల్ అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు పురపాలక సంఘ అధికారులు ఇష్టం వచ్చినట్లు డోర్ నెంబర్లు ఇవ్వడం వల్ల ప్రభుత్వ భూములు సైతం ఆక్రమణకు గురవుతున్నాయని ఆయన అన్నారు ఒక్కో ఇంటికి 10 నుంచి 11 డోర్ నెంబర్లు కూడా ఇస్తున్నారు ఒక్కసారి డోర్ నెంబర్లు ఇచ్చిన తర్వాత వాటిని తొలగించడం కూడా కష్టమవుతుంది అక్రమంగా డోర్ నెంబర్లు ఇస్తే సంబంధిత సిబ్బందిని సస్పెండ్ చేసే వరకు వదిలిపెట్టమని అనే హెచ్చరించారు ఇంటి నిర్మాణ అనుమతుల్లో సైతం అధికారులు ముప్పు తిప్పలు పెడుతున్నారని అవసరమైన అన్ని పేపర్లు ఉంటే వెంటనే అనుమతులు ఇవ్వాలని ఆయన సూచించారు వేసవి కాలం వస్తున్న నేపథ్యంలో పట్టణంలో మంచినీటి సమస్య ఎక్కడెక్కడ ఉందో గుర్తించి వాటిని పరిష్కరించేలా ప్రణాళికలు రూపొందించాలని ఆయన సూచించారు పట్టణ అభివృద్ధిలో వార్డు అధికారులు దృష్టి సారించాలి అని అన్నారు ప్రధానంగా ఏ వార్డులో ప్రభుత్వ భూములు అక్రమాలకు గురైన అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఆ వార్డు అధికారులదే బాధ్యత అని ఆయన అన్నారు.

## శ్రీ సంత్ తుకడోజీ మహారాజ్ 56వ పుణ్యతిథి, మోతిజీ మహారాజ్ 27వ పుణ్యతిథి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు మార్చి 07:**
బేల మండలం సాంగిడి లో నిర్వహిస్తున్న శ్రీ సంత్ తుకడోజీ మహారాజ్ 56వ పుణ్యతిథి, మోతిజీ మహారాజ్ 27వ పుణ్యతిథి వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సప్తహ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. అంతకుముందు పుల్లకి సేవలో ఎమ్మెల్యే పాల్గొని పల్లకి మోశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్న గ్రామస్తులను అభినందించారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఎమ్మెల్యే వెంట బిజెపి నాయకులు ప్రవీణ్ మురళీధర్ దత్త.

## జిల్లాలో అవసరాలకు సరిపడా ఇసుక లభ్యతకు చర్యలు

- జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 07**
మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి పనులు, ప్రజల అవసరాలకు సరిపడా ఇసుక లభ్యతను పెంచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా పంచాయతీ, టి.జి.ఎ.టి.డి.సి., భూగర్భ జల, గ్రామీణ నీటి సరఫరా, ఐ,కార్డ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన భవనాలు, సి.సి. రోడ్లు ఇతర నిర్మాణ పనులతో పాటు ప్రజలకు గృహ నిర్మాణాలకు అవసరమైన ఇసుక లభ్యతను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టి.జి.ఎ.ఐ.డి.సి. ప్రాజెక్టు అధికారి ఎ.శ్రీకాంత్, భూగర్భ జల శాఖ అధికారి ఎం.దివ్య, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి స్వామి, ఐ&కార్డ్ ఎ.ఈ.ఈ. జి. విజయ్ భాస్కర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 07**
మంచిర్యాల, కొమురం భీం అసిఫాబాద్ జిల్లాలలో నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్లు తెలిపారు. మహిళా సంఘాలు, పొదుపు మహిళలు, అంగన్వాడి తో పాటు అన్ని రకాల మహిళలు అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని సూచించారు



# మహిళా దినోత్సవం

## సమాజానికి శక్తి, మార్పు, అభివృద్ధి

*"ప్రపంచం లో ఏ దేశమైనా, ఏ సమాజమైనా ముందుకు వెళ్లాలంటే, ఆ దేశ మహిళలు సమాన హక్కులు, అవకాశాలు పొందాలి." - ఈ మాటలు నేడు మరింత ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే మహిళా దినోత్సవం మహిళల సాధికారత, హక్కులు, సాధించిన విజయాలను గుర్తు చేసే ప్రత్యేక దినంగా నిలుస్తుంది. మహిళలు ప్రతి రంగంలోనూ అపూర్వమైన కృషి చేసి, స్ఫూర్తిదాయక ప్రయాణం కొనసాగిస్తున్నారు. కుటుంబం నుంచి సమాజం వరకూ, వ్యవసాయం నుంచి అంతరిక్షం వరకూ, గృహ స్థాయి నుంచి పార్లమెంట్ వరకూ మహిళల పాత్ర అపారమైనది.*

### స్త్రీ శక్తి - ఆది నుండి నేటివరకు

సంస్కృతి, నాగరికతల అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకం. మన భారతదేశంలో పురాణ కాలం నుంచే మహిళలకు గౌరవ స్థానాన్ని ఇచ్చారు. గార్గి, మైత్రేయి, అనుసూయ, సావిత్రి వంటి ప్రాచీన మహనీయులు మహిళా సాధికారతకు దారితీశారు. కానీ, కాలక్రమేణా ఆచారాలు, కట్టుబాట్లు మహిళల స్వేచ్ఛను నిరోధించాయి. విద్య, ఉద్యోగ అవకాశాల లోపం, లింగ వివక్ష, ఆస్తి హక్కుల కోత, బాల్య వివాహాలు వంటి అనేక సమస్యలు మహిళల ఎదుగుదలకు అడ్డుగా మారాయి. మహిళల సాధికారత - సమాజ పురోగతికి మెరుగైన మార్గం నేడు మహిళలు ఆర్థిక, రాజకీయ, విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, శాస్త్ర సాంకేతిక రంగాలు తదితర అన్ని రంగాల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు. మహిళల సాధికారత కేవలం వ్యక్తిగతంగా కాదు, అది సమాజం మొత్తం అభివృద్ధి చెందేందుకు బలమైన సాధనం. విద్య - మహిళా సాధికారతకు మొదటి అడుగు విద్య అనేది సమాజాన్ని మారుస్తుంది. "ఒక పురుషుడు చదివితే అతను చదువుకున్నవాడవుతాడు. కానీ, ఒక మహిళ చదివితే మొత్తం కుటుంబం చదువుకున్నవారవుతారు" అనే మాట నిజమే.

మహిళా విద్యాభివృద్ధికి ప్రభుత్వ పథకాలు:
బేటీ బచావో, బేటీ పడావో అమ్మఒడి, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఉచిత బాలికా విద్య, మేధావి బాలికల కోసం స్కాలర్షిప్‌లు డిజిటల్ సావత్యతతో మహిళలకు ఆన్‌లైన్ విద్యా అవకాశాలు ఆర్థిక స్వాతంత్ర్యం - మహిళలకు బలమైన ఆధారం మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి చెందితే, వారు నిర్ణయాలను స్వతంత్రంగా తీసుకోగలరు. స్వయం సహాయ సంఘాలు (SHGs) ద్వారా లక్షలాది గ్రామీణ మహిళలు స్వయం ఉపాధిని పొందుతున్నారు. మహిళా పారిశ్రామికవేత్తలకు రుణాలు, అనుదానాలు ద్వారా ప్రోత్సాహం. స్టార్టప్‌లు, కొత్త వ్యాపార అవకాశాలు ద్వారా మహిళలు అనేక రంగాల్లో ముందుకు వెళుతున్నారు. టెక్నాలజీ ద్వారా వర్క్-ఫ్రం-హోమ్ అవకాశాలు పెరుగుతున్నాయి. ఆరోగ్యం - మహిళా శ్రేయస్సు కోసం అనేక పథకాలు ఆరోగ్యంగా ఉన్న మహిళలే కుటుంబాన్ని, సమాజాన్ని ఆరోగ్యంగా ఉంచగలరు. గర్భిణీ స్త్రీల కోసం ప్రత్యేక ఆరోగ్య పథకాలు అమ్మఒడి, జనని సురక్షా యోజన లాంటి పథకాలు

### బాలికల కోసం పోషకాహారం కార్యక్రమాలు

మహిళల కోసం ఉచిత ఆరోగ్య పరీక్షలు, కంటి వెలుగు, క్యాన్సర్ స్క్రీనింగ్‌లు మహిళా భద్రత - సమాజం ముందుకు సాగాలంటే ఇది తప్పనిసరి ఒక మహిళ భద్రంగా ఉంటే, ఆ సమాజం పురోగమిస్తుందని నమ్మాలి. షీ టీమ్స్, భద్రత హెల్ప్‌లైన్‌లు ద్వారా రక్షణ వీధుల్లో సీసీటీవీలు, మహిళలకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు గృహ హింస చట్టాలు, మహిళా హక్కుల పరిరక్షణ మహిళలు అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఈరోజు మహిళలు సైన్స్, టెక్నాలజీ, వ్యాపారం, రాజకీయాలు, ఆటలు, అంతరిక్ష పరిశోధన వంటి అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారు. కల్పనా చావ్లా, సునీతా విలియమ్స్ - అంతరిక్ష రంగంలో మహిళలు కె. విజయలక్ష్మి, టెసీ థామస్ - రక్షణ రంగంలో అగ్రస్థాయి శాస్త్రవేత్తలు మేరీ కోమ్, సైనా నెహ్వాల్, పి.వి.సింధు - క్రీడా రంగంలో మహిళా ప్రతిభ ఇందిరా నూయి, ఫాల్గుణి నాయర్ - వ్యాపార రంగంలో ముందంజ నిర్మలా సీతారామన్, మమతా బెనర్జీ, స్మృతి ఇరాని - రాజకీయాల్లో మహిళా నాయకత్వం

### భరోసా కేంద్రం

ఈ కేంద్రాన్ని ప్రధానంగా హింసాకాండ బాధితులు మరియు గృహ హింస బాధితుల కోసం ఒక ఆశ్రయం వద్ద వివిధ సేవలను అందించడం పై దృష్టి పెట్టింది. కేంద్రం ప్రధానంగా ఒక ఆశ్రయం సేవలను అందించే లక్ష్యంతో, తద్వారా బాధితాలైన బాధితులు ఫిర్యాదులను నమోదు చేసే ప్రక్రియలో రెండవదానిని బాధిస్తారు. ఈ కేంద్రం ద్వారా అందించబడిన సేవలుబీ (1) మెడికల్ (2) లీగల్ (3) పోలీస్ (4) రాష్ట్ర ప్రభుత్వం యొక్క మార్గదర్శకాల ప్రకారం సాంఘిక సలహాలు మరియు ఆర్థిక ఉపశమనం అందిస్తాయి. బాల కార్మికులు, తప్పిపోయిన పిల్లలు, రన్అవే, ఉపసంహరించిన వదలి, చైల్డ్ వివాహాలు మరియు నిర్లక్ష్యం చేయబడ్డ పిల్లలు, వారి తల్లిదండ్రులకు పిల్లలను స్వాధీనం చేసుకొని పిల్లల్లో గృహాలు, కేజిబివి, సంక్షేమ హాస్టల్స్, జువెనియల్ హోమ్స్ మొదలైనవి, ఈ సంవత్సరం DCPU ఆపరేషన్ స్మైల్ మరియు ఆపరేషన్ మస్కాన్ కార్యక్రమంలో ఉన్న వివిధ ప్రాంతాల నుండి పిల్లలను కాపాడింది మరియు బాల్య వివాహాలు నిలిపివేయబడ్డాయి.

### మహిళా దినోత్సవం సందేశం

మహిళల సాధికారత అంటే కేవలం ఉద్యోగాలు, విద్య మాత్రమే కాదు. ఆమె తన జీవితాన్ని స్వతంత్రంగా, గౌరవంగా జీవించగలగాలి.

### సీతక్క: మహిళా శిశు సంక్షేమంలో ఆదర్శంగా తెలంగాణ

మహిళా శిశు సంక్షేమంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. పోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ప్రత్యేక పథకాలు ఉదయ్‌పూర్ చింతన్ శిబిర్‌లో మంత్రి సీతక్క రెండు విభాగాల్లో ఉత్తమ రాష్ట్రంగా తెలంగాణ మహిళా శిశు సంక్షేమంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణాదేవి అధ్యక్షతన శనివారం జరిగిన చింతన్ శిబిర్ కార్యక్రమానికి మంత్రి సీతక్క, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమం కోసం తెలంగాణలో అమలవుతున్న ప్రత్యేక పథకాలు, సాధించిన పురోగతి, కేంద్రం నుంచి ఆశిస్తున్న సహకారంపై సీతక్క మాట్లాడారు. వితంతువులకు ఇస్తున్న పింఛనులో కేంద్రం తన వాటాగా రూ.200 మాత్రమే ఇస్తోందని, గత పదేళ్లుగా ఈ మొత్తం పెరగలేదని గుర్తుచేశారు. అలాగే దేశంలోనే అత్యధికంగా అంగన్‌వాడీ సిబ్బందికి వేతనాలు అందిస్తున్నది తెలంగాణ ప్రభుత్వమన్నారు. కాగా అనాథ పిల్లలను చేరదీసి, వారికి విద్యాబుద్ధులు నేర్పి, సాంకేతిక శిక్షణతో మెరుగైన ఉపాధి కల్పిస్తున్న దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా సాంకేతిక శిక్షణ సంస్థను ఉత్తమ ఆచరణ(బెస్ట్ ప్రాక్టీస్)గా కేంద్రం గుర్తించింది. వెంగళరావునగర్లోని మహిళా శిశు సంక్షేమ కమిషనరేట్ ప్రాంగణంలో ఆ శాఖ ఆధ్వర్యంలో మూడేళ్ల డిప్లమా కోర్స్ అందిస్తోంది. ప్రతి ఏటా 240 మంది విద్యార్థులను చేర్చుకుంటారు. మరోవైపు కూకట్‌పల్లిలోని మహిళా ప్రాంగణంలో దేశంలోనే మొట్టమొదటి మహిళా డ్రైవింగ్ శిక్షణ కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఇక్కడ మహిళలకు డ్రైవింగ్‌లో శిక్షణ ఇవ్వడంతో పాటు లైసెన్స్‌ను ఇప్పిస్తారు. పై రెండు సంస్థలు దేశంలోనే మొట్టమొదటివి. అందుకే ఈ రెండు విభాగాల్లో తెలంగాణను కేంద్రం ఉత్తమ ఆచరణగా గుర్తించి ప్రశంసించింది. ఉదయ్‌పూర్ చింతన్ శిబిర్‌లో ఈ విషయాన్ని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారికంగా ప్రకటించింది.

### మేము కోరుకునే సమాజం

*లింగసమానత్వం*

*మహిళలకు భద్రత*

*విద్య, ఆరోగ్య సాధికారత*

*ఆర్థిక స్వాతంత్ర్యం*

*మహిళలకు సమాన అవకాశాలు*

మహిళల ప్రగతి లేకుండా ప్రపంచ ప్రగతి అసంభవం. మహిళలు ముందుకు సాగేందుకు, సమాన హక్కులు పొందేందుకు ప్రతి ఒక్కరూ వారి పాత్ర పోషించాలి.
ఈ మహిళా దినోత్సవం, ప్రతి మహిళకు శక్తిని, స్ఫూర్తిని అందించే రోజు కావాలి!



మీ.
**అంబటి తిరుపతి**
కాకతీయ విశ్వవిద్యాలయం.
9949055604

## ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియపై విస్తృత ప్రచారం నిర్వహించాలి

- **మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.దానకిశోర్**




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 07**
ఎల్.ఆర్.ఎస్.-2020 పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత గల వారు రుసుము చెల్లించేందుకు ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత స్థాయిలో ప్రచారం చేపట్టాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.దానకిశోర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్ జ్యోతి తో కలిసి ఎంపిక చేయబడిన జిల్లాల



కలెక్టర్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, రిజిస్ట్రార్ల, సబ్-రిజిస్ట్రార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ ఆయా జిల్లాలో అనుమతి లేని లే-అవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రక్రియపై ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. లే-అవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తులలో అర్హులైన దరఖాస్తుదారులు ఈ నెల 31వ తేదీ నాటికి పూర్తి ఫీజు చెల్లించినట్లయితే 25 శాతం ఫీజు తగ్గించేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఈ విషయంపై ఫీజు చెల్లించేందుకు దరఖాస్తుదారులకు వివిధ ప్రసార, ప్రచార మాధ్యమాల ద్వారా సమాచారం అందించి ఫీజు చెల్లించే విధంగా విస్తృత ప్రచారం చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్హులైన వారి డాక్యుమెంట్లు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎల్.ఆర్.ఎస్.-2020 పథకంలో అర్హులైన అభ్యర్థుల నుండి రుసుము చెల్లించే విధంగా జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. దరఖాస్తు సమయంలో దరఖాస్తుదారుల మొబైల్ నంబర్, చిరునామా వివరాలు తీసుకోవడం జరిగిందని, వారికి ఫోన్ కాల్ చేసి రుసుము చెల్లింపు వివరాలు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. రుసుము చెల్లింపుదారులు సాంకేతిక సమస్య కారణంగా ఇబ్బందులు పడుతున్నారని, త్వరగా పరిష్కరించి రుసుము చెల్లింపు ప్రక్రియ సజావుగా సాగేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, లక్షెట్టిపేట సబ్-రిజిస్ట్రార్లు ప్రియాంక, సాయికుమార్, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అథ్లెట్లకు ప్రోత్సాహం అవసరం

● క్రీడాకారులను ప్రోత్సహించే చర్యలు ముఖ్యం



**న్యూఢిల్లీ,మార్చి7( వెలుతురు):**

భారత్ లాంటి విశాలమైన దేశంలో సవాళ్లు ఉన్నప్పటికీ, గ్రామాల స్థాయిలో క్రీడలకు సంబంధించి మౌలిక సదుపాయాలు మెరుగుపడితే మహిళా అథ్లెట్లు మరింత మంది ముందు కొచ్చే అవకాశం ఉంటుంది. మెరుగైన శిక్షణ, పోషకాహారం లాంటి కారణాలతో ఇప్పటికీ దేశంలో క్రీడలు పట్టణ ప్రాంతాలకే పరిమితం అవుతున్నాయని చాలామంది నిపుణులు అభిప్రాయపడుతున్నారు. చెస్‌కు భారత్‌లో ఉండాల్సినంత ఆదరణ లేదని మహిళా చెస్ క్రీడాకారులు అభిప్రాయపడుతున్నారు. కామన్వెల్త్ గేమ్స్ తర్వాత దేశంలో క్రీడలకు సంబంధించి మౌలిక సదుపాయాలు చాలా మెరుగయ్యాయి. అయిన ప్పటికీ, అంతర్జాతీయ ప్రమాణాలతో పోల్చితే ఇంకా చాలా మెరుగవ్వాల్సి ఉంది. ఇప్పటికీ దేశంలో క్రికెట్‌దే ఆధిపత్యం. అయితే, క్రీడా అభిమానులు, మీడియా పురుషుల క్రికెట్ జట్టుకు ఇచ్చినంత ప్రాధాన్యత, మహిళల జట్టుకు ఇవ్వడంలేదు. క్రికెటర్లకు వచ్చినంత గుర్తింపు ప్రపంచ, ఏషియన్, కామన్వెల్త్ ఛాంపియన్లకు రావడంలేదు. ఖేలో ఇండియా గేమ్స్‌లో బాలికలు పతకాలు సాధిస్తున్నారు. షూటింగ్‌లో పలు అంతర్జాతీయ పతకాలు సాధించిన 17 ఏళ్ల రామ్ కిషన్ భాకెర్ తమకు పెద్దగా ప్రచారం రావడం లేదని అంటోంది. మాలావత్ పూర్ణ లాంటి వారెందరో పర్వతారోహణలో రాణించారు. దేశానికిపేరు తెచ్చారు. ఇలాంటి వారిని ప్రోత్సహించాలి. కొన్ని చిన్న గ్రామాల్లో ఆటల గురించి ఏమాత్రం అవగాహన ఉండదు. పోటీల గురించి కొంతమంది గ్రామీణులకు తెలియదు. కానీ, కాస్త దృష్టి పెడితే ఆ ఊళ్లలోనే మెరుగైన ఆటగాళ్లు దొరుకుతారు. మహిళలు ధైర్యంగా ముందడుగు వేయాలి. అబ్బాయిల్లాగే తాము కూడా క్రీడల్లో రాణించగలమని పోరాడాలి. సాంస్కృతిక, సంప్రదాయ అవరోధాల ను అధిగమించాలి. మహిళలు స్వయం శక్తి దిశగా ఎదిగేలా పథకాలను కేంద్రం తీసుకుని రావాలి. అన్నిరంగాల్లో విజయాలు సాధిస్తున్న మహిళలు ప్రోత్సహిస్తే మరింతగా రాణించగలరు. సానియా మిర్జా, సైనా నెహ్వాల్, పివి సింధు,సాక్షి, మాలావత్ పూర్ణా,గొంగిడి త్రిష ఇలా చెప్పుకుంటూ పోతే ఎందరో మనదేశంలో తమ పిల్లలు అడపిల్లలని చూడడం లేదు. వారిని వెన్నుతట్టి ప్రోత్సహించేందుకు వెనకాడడం లేదు. ఎందరో ఆడపిల్లల తల్లిదండ్రుల తమ పిల్లలను అతి కష్టం మీద చదివిస్తున్నారు. వారికి వెన్నంటి నిలిచి ప్రోత్సహి స్తున్నారు. ఇలాంటి వారికి కేంద్రం ప్రోత్సాహకాలు ప్రకటించాలి. ఫీజులు, విద్యా రుణాలు,క్రీడాంశాల్లో రాయితీలు ఇవ్వాలి.

## ప్రత్యేక స్పోర్ట్స్ పాలసీ కావాలి

● అప్పడే క్రీడాకారులకు అవకాశాలు

**హైదరాబాద్,మార్చి7( వెలుతురు):**

ఓట్ల కోసం పథకాలు కాకుండా క్రీడాకారులను ప్రోత్సహించేలా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలి. అందుకు క్రీడా పాలసీని ప్రకటించాలి. మెరికల్లాంటి క్రీడాకారులను తయారు చేసేందుకు ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం కనీసం ఇప్పటి నుంచయినా ప్రయత్నించాలి. బాల్యంలోనే క్రీడాంశాలపై మక్కువ కల్పించి ప్రత్యేక స్పోర్ట్స్ స్కూళ్లను తెలవాలి. అందుకు ఎంత ఖర్చయినా వెరవకుండా ముందుకు సాగాలి. ఇవాళ ఇంట్లో ప్రతి మగపిల్లాడికి బ్యాట్ పట్టడం తప్ప మరో క్రీడ తెలియకుండా పోతోంది. క్రికెట్ మాత్రమే కాదు.. బ్యాడ్మింటన్ సహా అనేక ఆటలు ఉన్నా యన్న సంగతి ముందుగా తెలియ చెప్పాలి. మన ఒకప్పుడు హాకీ క్రికెట్ కంటే మిన్నగా అభిమానుల ఆదరణకు నోచుకుంది కానీ.. తర్వాత భారత జట్టు ప్రదర్శన లాగే దానికున్న ఆదరణా పడిపోయింది. అది మన జాతీయ క్రీడ అయినా దానిని పక్కన పెట్టేశాం. హాకీతో పాటు మిగతా ఆటలన్నీ కూడా ఉన్నా వాటిని ఆదరించుకోవడం లేదు. నిరాదరణ కారణంగానే కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, తదితర క్రీడలన్నీ కనుమరుగవుతున్నాయి. ప్రైవేట్ ప్రోత్సాహంతో సింధులాంటి వాళ్లు షటిల్ బ్యాడ్మింటన్ పట్టల మక్కువ పెంచుకోవడంతో ఇప్పుడు దీనికి ఆదరణ పెరగగలదు. గత కొన్నేళ్లలో బ్యాడ్మింటన్ అంచెలంచెలుగా ఎదిగి, ఆదరణ పెంచుకుని.. ఇప్పుడు దేశంలో లక్షల మంది ఆ ఆట ఆడేందుకు ముందుకొచ్చేలా.. కోట్ల మంది కీలక మ్యాచ్‌లను వీక్షించేలా చేయగలిగింది. ఇందులో పుల్లెల గోపీచంద్ పాత్ర అత్యంత కీలకం. బ్యాడ్మింటన్ బంగారు భవిష్యత్తుకు గట్టి పునాది వేశాడు గోపీచంద్. అతను నెలకొల్పిన అకాడమీ ఇప్పుడిప్పుడే వేళ్లూను కుంటోంది. దేశంలో బ్యాడ్మింటన్ ముఖచిత్రాన్నే మార్చేసిన ఘనత గోపీచంద్‌ది. ద్రోణాచార్య లాగా తర్ఫీదు ఇచ్చి మెరికల్లాంటి షటిలర్లను తయారు చేస్తున్నాడు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో బ్యాడ్మింటన్ గొప్ప పురోగతి సాధించింది. ఇప్పటికే ఆడేందుకు, చూసేందుకు మంచి ప్రత్యామ్నాయంగా మారిన బ్యాడ్మింటన్‌పై ఆసక్తి రెట్టింపవుతుందనడంలో సందేహం లేదు. అయితే ఈ స్ఫూర్తి కొనసాగాలంటే, మరిన్ని పతకాలు రావాలంటే ప్రభుత్వాల క్రీడా విధానాంలో మార్పుల రావాలి. కోచ్‌లను,క్రీడాకారులను ప్రోత్సహించాలి. అందుకే చైనా తరహాలో భారత్ ప్రభుత్వం కూడా క్రీడలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చే విధంగా తయారవ్వాలి. సింధు మ్యాచ్‌లను చూసినప్పుడు కలిగిన అనుభూతి ఇప్పుడు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి నింపుతుందనడంలో సందేహం లేదు.

## వచ్చేవారం నుంచి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

ప్రజానీకానికి ఎన్ని కలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసు కుం టూ ముందుకెళ్తున్నామన్నారు. అర్హులైన వారికి అందరి కీ రేషన్ కార్డులు ఇస్తాం,రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం లేటవుతుంది. ఆనాటి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించింది. వాటన్నింటినీ గాడిన పెడుతూ అభివృద్ధి, సంక్షేమం చేపడుతున్నాం.ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు,పేదవారి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తోంది. ఇచ్చిన ప్రతి మాటను.హామీని ఆలస్యమైనా నిలబెట్టు కుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# దేశానికి గర్వకారణం మహిళా క్రీడాకారులు

● భారత కీర్తిపతాకను ఎగరేసతున్నవారు ఎందరో

● త్రిష లాంటి వారికి మరింత ప్రోత్సాహం దక్కాలి

**న్యూఢిల్లీ,మార్చి7 ( వెలుతురు):**

క్రీడా రంగంలో ఇటీవలే తెలంగాణకు చెందిన గొంగడి త్రిష తారాజువ్వలా దూసుకుని వచ్చారు. తన స్వయంకృషితో ఆమె అంతర్జాతీయ క్రికెట్‌లో రాణించారు. క్రీడారంగంలో మెరుపులు పూయిస్తున్న ఎందరో మహిళా క్రీడాకారులు భారత కీర్తిపతాకాన్ని ఎగురవేశారు. సానియా మిర్జా,సైనా నెహ్వాల్, పివి సింధు, మేరీ కోమ్,స్మృతి మందాన వంటి వారు ప్రస్తుత సమాజంలో ఇంకా తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. వారు క్రీడారంగంలో చేస్తున్న కృషి భారత ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది. క్రికెట్‌లో కూడా తమకు ఎదురు లేదని చూపుతున్నారు.ఇందులో తెలుగమ్మాయి పివి సింధు ఎన్నో అద్భుతాలతో రాణించి పద్మశ్రీని దక్కించుకుంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణంతో మెరిసిన పి.వి.సింధు కృషి అభినందనీయం. ఆమె ఎలాంటి ప్రోత్సాహం లేకుండానే రాకెట్ పట్టి ఎంతో కఠిన దీక్షతో ఈ దశకు చేరుకుంది.ఈ యజ్ఞంలో ఆమె ఎక్కడా తడబాటుకు గురికాకుండా, ఆత్మస్థయిర్యం కోల్పోకుండా అప్రతిహతంగా ముందుకు సాగిన తీరు అభినందనీయం. ఇంతటి ఘనకీర్తి సాధించడానికి వ్యక్తిగతంగా ఆమె కష్టపడితే ఆమె కష్టానికి తల్లిదండ్రు లు, కోచ్ పుల్లెల గోపీచంద్ తోడ్పడ్డారు. అయితే ఆర్థికంగా కూడా ఆమె ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆరుసార్లు ప్రపంచ చాంపియన్‌షిప్ లో పోటీపడినా




స్వర్ణం గెలవడం సింధుకు మరచిపోలేని అనుభూతిగా మిగిలింది. పక్కా ప్రణాళికతో సిద్ధమై అనుకున్నది సాధించి, విశ్వకిరీటాన్ని అందుకొన్న తొలి భారత క్రీడాకారిణిగా గణుతి కెక్కింది. 'రియో'తో మొదలైన జోరును ఇంకా కొనసాగిస్తున్న సింధు ప్రపంచ టోర్నీ స్వర్ణంతో తన స్థాయిని మరింత పెంచుకుంది. అయితే ఒలంపిక్స్ పట్టికలో మనం ఎప్పుడూ కింది నుంచి ఫస్ట్ ఉండడానికి ప్రయత్నిస్తున్నాం. సింధులాంటి వారు పతకాలు సాధించారంటే అందులో ప్రభుత్వాల ఘనకార్యం ఏమీ లేదు. త్రిష లాంటి వారు దూసుకు వచ్చినా వారి సొంత కష్టమే. కోనేరు హంపి ఇలా ఎందరో ఉన్నారు. వారు తమ సొంతంగా ఆట నేర్చుకుని మన పరవును నిలబెట్టేందుకు ప్రయత్నించారు. నిజానికి ముందునుంచే ప్రభుత్వాలు వీరిని ప్రోత్సహించి ఉంటే బంగారు కొండల్లా మెరిసేవారు. బేటీ బచావో..బేటీ పడావో నినాదంగా మారరాదు. వీరి స్ఫూర్తిగా తీసుకుని ఆడపిల్లలకు క్రీడల్లో ప్రత్యేక శిక్షణ ఇప్పించాలి. ఆడపిల్లల క్రీడలకు, విద్యకు ఉచిత సౌకర్యాలు, మినహాయింపులు ఇవ్వాలి. అలా చేయడం ద్వారా ఎందరినో తయారు చేసుకోవాలి. త్రిష సాధించిన విజయంతో దేశంలో మహిళా క్రికెట్‌కు మరింత ఊపు వస్తుందనడంలో సందేహం లేదు. సైనాకు తోడు సింధు, కశ్యప్, జ్వాల, అశ్విని లాంటి క్రీడాకారిణులు కూడా ప్రపంచ స్థాయికి ఎదగడంతో రాకెట్‌కు మరింత ఊపొచ్చింది.అలా అన్ని ప్రభుత్వాలు కూడాక్రీడాకారులను ప్రోత్సహించేలా నిర్ణయాలు ఉండాలి.

# మహిళల రక్షణకు పటిష్ట చర్యలు

● రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక దృష్టి

● మహిళల రక్షణలో ముందున్న టీమ్స్

**హైదరాబాద్,మార్చి7( వెలుతురు):**

ఇప్పుడు ఎక్కువగా సైబర్ క్రైమ్ ఫ్రాడ్ సోషల్ మీడియా వేదికగా జరుగుతున్నాయి. కాబట్టి ప్రతి ఒక్క మహిళ కూడా జాగ్రత్తగా ఉండాలని ఏదైనా సమస్య వస్తే వెంటనే మా వాట్సాప్ నెంబర్ కి మెసేజ్ చేయండి... ఇప్పుడు మహిళలకు అండగా ఉంటుందని భరోసా ఇస్తున్నారు.తెలంగాణలో మహిళల రక్షణకు షీ టీమ్స్ ఏర్పాటు చేశాక మంచి ఫలితాలు వస్తున్నాయి. మహిళలకు అండగా అవి బాగా పనిచేస్తున్నాయి. మహిళా దినోత్సవం సందర్భంగా అనేక కార్యక్రమాలతో చైతన్యం చేపట్టారు. ఎపిలోనూ మహిళా శక్తి యాప్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తామని హోంమంత్రి అనిత ప్రకటించారు. గతంతో పోలిస్తే మహిళల రోణ విషయంలో ప్రభుత్వం కఠినంగానే వ్యవహరిస్తోంది. అయితే దేశవ్యాప్తంగా ఒకే తరహా కఠిన చట్టాలు రావాలి. అప్పుడే ప్రజల్లో భయం నెలకొంటుంది. ఇకపోతే షీ టీమ్స్ ఏర్పాటు చేసినప్పుడు దీనిని బలోపేతం చేసి మహిళలకు అండగా నిలవడంలో ఐపిఎస్ అధికారి స్వాతి లక్రా కృషి ప్రశంసనీయం. సిటీ పోలీస్ తరపున షీటీమ్స్ బాగా పనిచేయడంతో అనేక రాష్ట్రాల్లో దీనిని విస్తరించారు. ఇదో రకంగా తెలంగాణ షీ టీమ్స్‌కు దక్కిన గౌరవంగా చూడాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు కార్యక్రమాలు చేపట్టారు. షీటీమ్స్ ఏర్పడినందున వారి పాత్రను,కృషిని అభినందించాల్సిందే. ఎన్నో క్లిష్టమైన సమస్యలను, కేసులను పరిష్కరించడంతో పాటు..మహిళలకు తామున్నామన్న భరోసా ఇవ్వడంలో షీ టీమ్స్ విజయం సాధించాయి. డయల్ 100, మహిళా భద్రత, షీ టీమ్స్ గురించి అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించారు. ఉమెన్ సేఫ్టీ విషయంలో అనేక చర్యలు తీసుకున్నారు. మహిళలను వేధించినా లేదా రేప్ కేసుల్లో నిందితులకు శిక్ష ఖరారు చేయించడంలో షీటీమ్స్ కీలక భూమిక పోషించాయి. యువతులు, మహిళలు ఇక నగరంలో నిర్భయంగా ఉండొచ్చన్న భరోసా దక్కడంలో ఈ టీమ్స్ బాగా కృషి చేస్తున్నాయి. వారికి అండగా, రక్షణగా 'షి' బృందాలను



ఏర్పాటు చేసి వారి భద్రతకు తెలంగాణ ప్రభుత్వం ముందడుగేసింది. జగన్ హయాంలో మహిళల కోసం ప్రత్యేక పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసినా లితంలేకుండా పోయింది. ప్రధానంగా మహిళల పట్ల సమాజంలో మార్పు వస్తేనే ఇది సాధ్యం. బస్టాపులు, రైల్వేస్టేషన్లు, ఆటోస్టాండ్ల వద్ద, కళాశాలల వద్ద నిఘా వేస్తారు. మహిళలను వేధింపులకు గురి చేసిన వారిని తక్షణమే అదుపులోకి తీసుకుంటున్నారు. ఆపదలో ఉన్నప్పుడు వెంటనే 100కు ఫోన్ చేస్తే తక్షణ సాయం అందిస్తామని స్వాతిలక్రా మహిళలకు సూచించారు. ఈవ్ టీజింగ్‌కు పాల్పడుతూ షి బృందాలకు పట్టుబడిన వారు జాగ్రత్తగా ఉండకపోతే వారిపై క్రైమ్‌షీట్ తెరుస్తారు. ఆ వివరాలు అన్ని పోలీస్‌స్టేషన్లలో అందుబాటులో ఉండేలా సెంట్రల్ డేటాలో పొందుపరుస్తారు. ఈవ్‌టీజర్ల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తారు. చట్ట ప్రకారం శిక్షించడమే కాకుండా, మళ్లీ పట్టుబడితే నిర్భయ కేసును నమోదు చేస్తారు. ఈవ్‌టీజర్లపై నిర్భయంగా ఫిర్యాదు చేయొచ్చని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ఆకతాయిల చేష్టలకు చెక్ పెట్టేందుకు ఏర్పాటు చేసిన షీ టీమ్స్ వ్యవస్థ పటిష్టంగా పనిచేస్తోంది. నమోదైన కేసులే ఇందుకు ఉదాహరణ. మహిళల భద్రతకు పెద్దపీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం వారి రక్షణ కోసం షీ టీమ్స్‌ని 2018లో ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఆడవాళ్లపై వేధింపులకు పాల్పడే వారిని ఊపేక్షించ కుండా వారిపై కేసులు నమోదు చేస్తోంది ఈ మహిళ రక్షణ వ్యవస్థ. షీ టీమ్స్ ఇలాంటి కేసుల్లో పేరెంట్స్‌కి కౌన్సిలింగ్ ఇవ్వడంతో సత్ఫలితాలు కనిపిస్తున్నాయి. ఫిర్యాదులు వచ్చిందే తడవు... ఆకతాయిలు, పోకిరీలను అరెస్ట్ చేసింది షీ టీమ్స్ వ్యవస్థ. ఎవరైనా వేధిస్తే గతంలో పోలీస్ కంప్లైంట్ ఇవ్వడానికి మహిళలు ముందుకొచ్చే వాళ్లు కాదని,కాని ఆన్‌లైన్‌లో, వెబ్ సైట్ ద్వారా అవగాహన కల్పించడంతో ఫిర్యాదులు చేయడానికి ధైర్యంగా ముందు కొస్తున్నారు.

# విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి**
**బండి ప్రవీణ్ కుమార్ మార్చి 07**

విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం డైట్, చార్జీలను పెంచడం జరిగిందని, నూతన మెను ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా న్యూట్రిషన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సరైన పోషణ - ఆరోగ్య తెలంగాణ సమన్వయ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం కొరకు ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచి నూతన మెనూ అమలు చేస్తుందని, ఈ క్రమంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ సకాలంలో మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని తెలిపారు. అంగన్వాడీ




కేంద్రాలలో శారీరక, మానసిక ఎదుగుదల లోపం గల పిల్లలను గుర్తించి వారికి సకాలంలో పౌష్టికాహారంతో పాటు అవసరమైన మందులను అందిస్తూ సాధారణ స్థితికి తీసుకురావాలని, క్రమంగా తప్పకుండా విద్యార్థుల ఎత్తు, బరువు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు రక్తహీనత, ఆర్.బి.ఎస్.కె. పరీక్షలు నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రీ-స్కూల్ పిల్లల హాజరు శాతం పెంచాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల సంక్షేమం దిశగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ. శ్రీధర్, ప్రోగ్రాం అధికారి డా. అనిల్, సి.డి.పి.ఓ.లు విజయలక్ష్మి, స్వరూపారాణి, జిల్లా సమన్వయకర్త బి.రజిత, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బ్లడ్ బ్యాంక్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**వెలుతురు, హయత్ నగర్, మార్చి 7:**



హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శివారు కాలనీలు వాసవి మరియు బ్లడ్ బ్యాంక్ కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసుల సమస్యలపై ఆయా కాలనీలో శుక్ర వారం నాడు పర్యటించారు,ఈ సందర్భంగా కాలనీవాసులు తమ కాలనీలో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ సదుపాయం లేనందువల్ల మురుగునీరు మొత్తం కాలనీలోని ఖాళీ ప్రదేశాలలో చేరి విపరీతమైన దుర్వాసనతో పాటు, దోమలతో కాలనీవాసులు అనారోగ్య బారిన పడుతున్నారని కార్పోరేటర్ జీవన్ రెడ్డి కి వారు వివరించారు,కార్పొరేటర్ వెంటనే స్పందించి సంబంధిత ఏంటోమాలజీ సిబ్బందితో దోమల మందు పిచికారి చేయించడం జరిగింది, అదేవిధంగా సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా బ్లడ్ బ్యాంక్ మరియు వాసవి కాలనీలో భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ సదుపాయం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని జీవన్ రెడ్డి కాలనీవాసులకు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో ఏంటోమాలజీ రవీందర్ ,కుమార్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రెండు ఎమ్మెల్సీలను బీసీలకు ఇవ్వాల్సిందే


- **లేకపోతే మీరు చేసిన కులగణన సర్వేకు అర్థముండదు.**
- **జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు మార్చి 07:**

రాష్ట్రంలో బీసీలకు విద్యా,ఉద్యోగ,రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఎమ్మెల్సీ మరియు కార్పొరేషన్ పదవుల నియామకాల్లో కూడా మంత్రి మండలి నిర్ణయాన్ని అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ఈ యొక్క నిర్ణయాలు కాగితాలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపించాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందన్నారు.కేవలం కులగణన సర్వే చేసి చేతులు దులుపుకుంటే సరిపోదని 50 శాతంనికి పైగా ఉన్నటువంటి బీసీలకు అన్ని రంగాల్లో సమానమైన వాటా కల్పించి సామాజిక న్యాయం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహేష్ యాదవ్, పాలకూరి కిరణ్,చందు,అనంతుల సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**హైదరాబాద్ వెలుతురు మార్చి 07:**

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం దర్పణం సాహిత్య వేదిక , మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవం వేడుకలలో భాగంగా కవి సమ్మేళనం డా. చీదెళ్ల సీతాలక్ష్మి , ప్రధాన కార్యదర్శి, దర్పణం సాహిత్య వేదిక , అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన అయినంపూడి శ్రీలక్ష్మి, ప్రముఖ సాహితీవేత్త ప్రసంగిస్తూ , మహిళలు ఇంకా వెనుకపడే ఉన్నారని ,మొక్కుబడి పోరాటాలు కాకుండా పూర్తి స్థాయిలో హక్కులు సాధించే దిశగా తాను స్వయంగా ఉద్యమిస్తామని సభాముఖంగా ప్రకటించారు. సంస్థ ఉపాధ్యక్షుడు రామకృష్ణ చంద్రమౌళి మాట్లాడుతూ ఇప్పటికే మహిళల అభివృద్ధికి,పరిరక్షణకై మహిళలకు ప్రత్యేక హక్కులు కల్పించ బడ్డాయని, అమలు చేయడంలో లోపాలు ఉండడంవల్ల పూర్తిగా వినియోగించుకుపోలేక పోతున్నారని తెలిపారు. శ్రీ లక్ష్మి చేసే ఏ ఉద్యమానికైనా పురుషుల మద్దతు ఉంటుందని అన్నారు. సమావేశ ప్రారంభంలో సీతాలక్ష్మి గారు అతిథి పరిచయం చేస్తూ సంస్థ లక్ష్యాలను వివరించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి రాయారావు సూర్య ప్రకాష్ రావు కవుల కవితలను ప్రశంసిస్తూ వందన సమర్పణ చేశారు. కవి సమ్మేళనంలో పి,బడే సాబ్,వి.సత్య మూర్తి, విశ్వైక, జే.వి.కుమార్, కోదాటి అరుణ, శోభా పాండే,కందుకూరి మనోహర్,శారద,రమ్య, ప్రశాంతి,రాజప్ప,కనపర్తి అన్ లక్ష్మయ్య, ఇమ్మడి రాం బాబు,మోహన్ రెడ్డి , షాహనాజ్ ,వడ్డేపల్లి విజయ లక్ష్మి మొదలైనవారు పాల్గొన్నారు.

# విద్యుత్ దీపాల సమస్య పై కాలనీలో పర్యటన :కార్పొరేటర్ కళ్లెం



**వెలుతురు, హయత్ నగర్, మార్చి 7:**

హయత్ నగర్ డివిజన్ లోని వెంకటేశ్వర కాలనీవాసుల విజ్ఞప్తి విద్యుత్ దీపాల సమస్య పై స్థానిక డివిజన్ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి శుక్ర వారం రాత్రి వెంకటేశ్వర కాలనీలో పర్యటించారు,ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలోనీ పలు వీధుల్లో విద్యుత్ దీపాల సదుపాయం లేకపోవడంతో, రాత్రివేళల చీకట్లతో చిన్నపిల్లలు మహిళలు ఇళ్లలో నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారని కార్పొరేటర్ కు సమస్యను వివరించడంతో కార్పొరేటర్ జీవన్ రెడ్డి స్పందించి గత కొంతకాలంగా జిఎంసీ లో నిధుల కొరత మరియుఅధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యుత్ దీపాల టెక్నీషియన్స్ కి సరైన సమయంలో వేతనాలు చెల్లించకపోవడం వల్ల వారు విధులు కూడా నిర్వహించలేదని, గత 10-15 రోజులుగా సిబ్బంది విధులు నిర్వహిస్తున్నానని, కావాల్సిన అన్ని విద్యుత్ దీపాలు కూడా ఇవ్వడం లేదని విడుదలవారీగా వెంకటేశ్వర కాలనీలో పూర్తి స్థాయిలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని జీవన్ రెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు ,ఈ పర్యటనలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు,

# మహిళలను గౌరవించడం మన సంప్రదాయం

- **ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి**



**వెలుతురు, సిటీ కల్చరల్ 07, మార్చి :**

మహిళలను గౌరవించడం భారతీయ సంస్కృతి సాంప్రదాయం అని తెలంగాణ శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అన్నారు. కోటపాటి ఫౌండేషన్, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవా రం ఉదయం రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాలు నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా "మహిళా స్ఫూర్తి అవార్డు" ప్రదానోత్సవం కనుల పండువగా సాగింది. ఈ కార్యక్రమానికి మధుసూద నాచారి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తల్లిగా, చెల్లిగా, అక్కగా, ఇల్లాలిగా, ఉద్యోగిగా, అధికారిగా, నాయకురాలిగా మహిళలు అందజేస్తున్న సేవలు అనితరసాధ్యమైనవని అన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ మహిళల్ని గౌరవించు కోవాలని సూచించారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లి మాధవి మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో స్త్రీల పాత్ర పెరుగు తూ వచ్చి, వివిధ వేదికలు మహిళా దినో త్సవాలకు స్థానం కల్పించాయని తెలిపారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్య క్రమాన్ని ప్రారంభించారు. అనంతరం 'మహిళా స్ఫూర్తి అవార్డు' గ్రహీతలు డాక్టర్ సృజన (మోడల్), మంతెన శాంతి కుమారి(హైకోర్టు లాయర్), డాక్టర్ ఆలూరి విజ యలక్ష్మి (రచయిత్రి), కేతా శ్రీ దివ్య రెడ్డి (గోల్డ్ మెడలిస్ట్), అరుణ జ్యోతి (సమాజ సేవకురాలు), బుక్కపట్నం రమాదేవి (కవయిత్రి), కోకిల సుజాత (రచయిత్రి), ఉప్పు అంబిక (ఉపాధ్యాయురాలు), మమత (సోషల్ వర్కర్) లను ఘనంగా అవార్డుతో సత్కరించారు. ఈ సంద ర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శ నలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విశ్రాంత జడ్జి డాక్టర్ బూర్గుల మధుసూదన్, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ, వి.కె.వి ఫౌండేషన్ ఫౌండర్ ఓరుగంటి కృష్ణ వేణి, నల్లతీగ శ్రీనివాసాచార్యులు, డాక్టర్ రాధా



కుసుమ, నిర్వాహకులు కె.మురళీమోహన్ రాజు, కోట పాటి మురళి, కేతా సుధాకర్ రెడ్డి, డాక్టర్ ఎస్.రామ చంద్రరావు, సభ్యులు జొన్నలగడ్డ మహే ష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- కలెక్టర్ నారాయణరెడ్డి



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 7:**

మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం అని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో



నిర్వహించినఅంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మార్పు అనేది ఇంటి నుండే ప్రారంభం కావాలని అన్నారు.విశ్వంలో చాలా గ్రహాలు ఉన్నాయని, భూమి పైన మాత్రమే ప్రాణం ఉన్న జీవులు జీవిస్తున్నాయని, అందులో మానవ జీవితం చాలా ఉత్తమమైందని తెలిపారు. ఆడ,మగా కలిసి ప్రయాణిస్తేనే అర్థం, పరమార్థం, స్త్రీ పురుషులిద్దరు ఒక బండికి జోడెద్దులుగా ప్రయాణం చేసినప్పుడే సమాజంలో ముందుకు వెళ్ళడం జరుగుతుందన్నారు. కుటుంబానికి మూలం కుటుంబంలో ఉన్న మహిళా అని, కుటుంబంలోని ప్రతి విషయంలో మహిళ సమతుల్యత కలిగి ఉంటుందని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో నేటికీ మహిళలను తక్కువగా చూడటం జరుగుచున్నదని, ఇప్పుడిప్పుడే మహిళలకు చదువుపరంగా, ఆర్థికపరమైన విషయాలలో సమానంగా అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. అబ్బాయిలను అమ్మయిలను సమానంగా పెంచాలని, పిల్లలకు విలువలతో కూడిన విషయాలు నేర్పించాలని అన్నారు. కుటుంబం, కుటుంబంలోని బంధాలు, విలువలు మర్చిపోకుండా ఉన్నప్పుడే సమాజాన్ని కాపాడుకోగలమని అన్నారు. మహిళలు తమ ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం మహిళలకు అందించే ప్రతిఫలాలను మహిళలు అందిపుచ్చుకునేలా



ప్రభుత్వరంగంలోఉన్న మనందరం కృషి చేయాలన్నారు. జిల్లాలో 1/3 వంతు మహిళా అధికారులు పని చేస్తున్నారని, అందరూ బాగా పని చేస్తూ జిల్లాను ముందుకు తీసుకెళ్లడంలో మహిళా అధికారుల సహకారం ఎంతైన ఉందని తెలిపారు. మహిళలు ఏదైన సాధించగలరాని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ఉన్నతాధికారులు, మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# హయత్ నగర్ కోర్టు లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

- బొడ్డు భిక్షపతి గౌడ్



**వెలుతురు, హయత్ నగర్, మార్చి 7:**

రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ,టీపీసీసీ లీగల్ సేల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ బొడ్డు భిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు, మార్చి 8 మహిళా దినోత్సవం సందర్భంగా హయత్ నగర్ కోర్టులో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు,ఈ పోటీల్లో గెలిచిన మహిళలకు బహుమతి ప్రదానంను హయత్ నగర్ కోర్టు 14 వ మెట్రోపోలీటన్ మేజిస్ట్రేట్ సల్మా ఫాతిమా మరియు బార్ అసోసియేషన్ అధ్యక్షులు హయత్ నగర్ కోర్ట్ బొడ్డు భిక్షపతి గౌడ్ చేతుల మీదుగా పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా జడ్జి సల్మా ఫాతిమా ను ఘనంగా సన్మానించి మెమంట్ ను అందించారు మరియు మహిళా న్యాయవాధులను, మహిళా కోర్టు సిబ్బంది ని ఘనంగా సన్మానిచడం జరిగింది. ఈ కార్యక్రమం లో హయత్నగర్ కోర్టు జనరల్ సెక్రటరీ నందుటి సంతోష్ కుమార్ గౌడ్, బండి నరేష్, మేకల సతీష్, తూమ్ సరిత, పొట్లపల్లి యాదయ్య గౌడ్ , జయసుధ దేవి, అవనగంటి నాగిరెడ్డి, సోమపంగు రాజేష్, వేదం సాయికృష్ణ, తొర్పునూరి ఈశ్వర్ గౌడ్, భార్గవి, జ్యోతిక, స్వప్న, కోర్టు సూపరింటెండెంట్ దార రాములు, వార్త్యావత్ శారదా, నాజార్ లక్ష్మి నరసింహ రెడ్డి, సాంబ, నక్క లక్ష్మణ్ గౌడ్, శ్రీలత, సునీత, శిరిషా, అనిత, రజిత తదితరులు పాల్గొన్నారు,

# మహిళలు కృషి, పట్టుదల, ప్రతిభతో ఎన్నో అద్భుతాలు సృష్టించవచ్చు ..

- **శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్పర్సన్ ఇందుమతి శ్రీరంగం...**

**కూకట్ పల్లి మార్చి 7 వెలుతురు:**




మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజంలో తమ ప్రతిభను నిరూపించాలని శ్రీరంగం ఫౌండేషన్ కో–చైర్పర్సన్ ఇందుమతి శ్రీరంగం అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీరంగం ఫౌండేషన్ కో–చైర్పర్సన్, శ్రీరంగం గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, న్యాయవాది అయిన ఆమె, అద్భుతమైన మహిళలకు తన సందేశం తెలియపరుస్తూ వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమే అన్నారు. ప్రతి మహిళా ముందుకు వచ్చి, తన ప్రతిభను ప్రదర్శించి, తన అభిరుచులు, సిద్ధాంతాలు, నైపుణ్యాల్లో తన సామర్థ్యాన్ని నిరూపించుకోవాలన్నారు. ఇది మీరు అభివృద్ధి చెందాల్సిన సమయం, అంతేకాదు మహిళలు ధైర్యంగా, బలంగా ఉండి ఒకరినొకరు ప్రోత్సహిస్తూ, మద్దతుగా నిలవాలని కోరారు. మనమందరం పరస్పరం ఉత్తేజాన్ని పొందుతూ, కలిసికట్టుగా ఎదగాలని ఆమె మనసారా కోరుకుంటూ సమస్త మహిళా లోకానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- కలెక్టర్ నారాయణరెడ్డి

**వెలుతురు , రంగారెడ్డి జిల్లా, మార్చి 7:**



రంగారెడ్డి జిల్లాలో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలకు సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలతో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను పూర్తి చేయుటపై, జిల్లా లలో తాగునీటి ఎద్దడి రాకుండాచేపట్టవలసిన చర్యలపై ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల గ్రౌండింగ్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులనుఎప్పటికప్పుడు పరిశీలించి గడువు లోపు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను పూర్తి చేయుటపై మొదటి ప్రాధాన్యత ఇస్తూ వేగవంతం చేయాలని తెలిపారు. ఎల్ఆర్ఎస్ (Layout Regulation Scheme)ను సద్వినియోగంచేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించి ఎల్ ఆర్ ఎస్ సద్వినియోగం చేసుకునేలా చేయాలని అన్నారు.తాగునీటి పై సమీక్ష నిర్వహిస్తూ వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగాప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. అవసరమైన ప్రాంతాలలో చేపట్టవలసిన మరమ్మత్తులు చేపట్టాలని, తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రణాళికా ప్రకారం చర్యలు చేపట్టాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు ప్రత్యేక శ్రద్ధ వహించి నీటి ఎద్దడి రాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్ఇంట్రా పనులను మార్చి 15వ తేదీ వరకు గ్రౌండింగ్ చేపట్టి 20వ తేదీ వరకుపనులు పెండింగులో లేకుండా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులపై మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకై చేసుకున్నదరఖాస్తులలో అర్హత ఉన్న దరఖాస్తుల గ్రౌండింగ్ చేయుటలో వేగం పెంచి పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి గ్రామంలో అర్హులైన దరఖాస్తులకు మంజూరీ ఇచ్చే విధంగా పని చేయాలన్నారు. త్వరితగతిన గ్రౌండింగ్ పనులు పూర్తి చేసి జిల్లాలో పెండింగ్ లేకుండా మీరంత పని చేయాలని కలెక్టర్ అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్,మిషన్ భగీరథ ఈఈ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు,మండలాల నుండి ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.





# రజకులను ఎస్సీలో చేర్చాల్సిందే

- న్యాయం కోసం ఆ వర్గాలు చూపు



**హైదరాబాద్,మార్చి7( వెలుతురు):**
తెలంగాణ ఉద్యమ సమయంలో రజకులను ఎస్సీలలోకి, కాయితీ లంబాడీలు, వాల్మీకి బోయలు, వడ్డెరలను ఎస్టీలలోకి చేరుస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఇప్పుడా హామీ ఏమయ్యిందని ఆయా వర్గాల నేతలు ప్రశ్నిస్తున్నారు. ముస్లింల రిజర్వేషన్ల నేపథ్యంలో తమ సంగతేంటని అంటున్నారు. అయితే ప్రస్తుతం ఈ విషయం గురించి పెద్దగా మాట్లాడటం లేదు. తమ సామాజిక స్థితిని మార్చుకోవాలని రజకులు, వాల్మీకి బోయలు, కాయితీ లంబాడీలు, వడ్డెరలు దశాబ్దాల కాలంగా చేస్తున్న పోరాటాల గురించి పెదవి విప్పడంలేదు. సమాజంలో నిజంగా అణగారిన వర్గాల వారిని ఆదుకోవడమే ప్రభుత్వ ఉద్దేశం అయితే ఈ వర్గాలు కోరుతున్న విధంగా వారిని ఎస్సీ, ఎస్టీ జాబితాల్లోకి చేర్చడంపై కూడా అసెంబ్లీలో చర్చించాలని కోరుతున్నారు. అందరి ఆమోదంతో ఈ వర్గాల గురించి కూడా ఒక నిర్ణయానికి రావాలి. సచార్ కమిటీ నివేదిక ప్రభుత్వానికి ఎప్పుడో అందినా గడిచిన మూడేళ్ల కాలంలో దానిని పట్టించుకోకుండా బుట్టదాఖలు చేశారని కొందరు వాదిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత ఇప్పుడు కాంగ్రెస్ పాలకులు బిసి రిజర్వేషన్ల గురించి హడావిడి చేస్తున్నారు. ఇది కేవలం రాజకీయ లబ్ధి పొందాలన్న పథకంతోనే తప్ప సమాజంలో అణగారిన ఆ వర్గాల వారికి మేలు చేయాలన్న ఉద్దేశంతో కాదన్నది వారి అభిప్రాయం. వాస్తవానికి తమిళనాడులో ముస్లింలకు 3.5 శాతం రిజర్వేషన్లు మాత్రమే ఇస్తున్నారు. అలాగే అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, మిజోరం లాంటి రాష్ట్రాలలో లో 80 శాతం రిజర్వేషన్లు ఉన్నాయన్నది ప్రభుత్వవాదన. అయితే ఆయా రాష్ట్రాలలో అత్యధికంగా గిరిజనులే ఉంటున్న కారణంగా రాజ్యాంగంలో ఇచ్చిన వెసులుబాటు మేరకు వారికి ఆ రిజర్వేషన్లు ఇవ్వడం జరిగింది. ఇవి కాదనగలమా అని అంటున్నారు. వెనకబాటుకు, సామాజిక వివక్షకు గురయిన అనేక వర్గాలకు కూడా న్యాయం చేయాలని కోరుతున్నారు.

# పసుపు ధరలపై రైతుల ఆందోళన

- గిట్టుబాటు ధరల కోసం చూపు



**నిజామాబాద్,మార్చి7( వెలుతురు):**
నిజామాబాద్ పసుపు మార్కెట్‌లో ధరలు దక్కడంలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. పసుపు బోర్డు ప్రకటించినా అది పూర్తిస్తాయిలో తనపనిని చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అయితే ఎగుమతులు పెరుగుతున్నాయని, తొందరపడి అమ్ముకోవద్దని సూచించారు. పసుపుబోర్డుతో మేలు జరుగుతుందని అన్నారు. అయితే నిజామాబాద్ జిల్లాతోపాటు జగిత్యాల, నిర్మల్ జిల్లాల నుంచి వేల పసుపు బస్తాలను తీసుకొస్తున్న రైతుల సమస్యలను పట్టించుకునే వారే లేకుండా పోయారు. మద్ధతు ధర, ఇతర సమస్యను తీర్చేవారే కరువయ్యారు. పసుపు రైతులను ఏళ్ల తరబడి ఎన్నికలకు అస్త్రాలుగా వాడుకొని లబ్ధి పొందిన నేతలు పసుపు ధరపై పట్టించుకోవడం లేదు. నిజామాబాద్ మార్కెట్ లో పసుపు ధర రోజురోజుకూ తగ్గుతోంది. ఏళ్ల తరబడి సాగుచేస్తున్న రైతులకు ఈ యేడు వచ్చినంత తక్కువగా ఏ సంవత్సరం రాలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పసుపు కొనుగోళ్లపై దృష్టి సారించకపోవడం వల్ల ధర పెరగలేదు. జాతీయ, అంతర్జాతీయ ప రిస్థితుల నేపథ్యంలో వ్యాపారులు ఒడిదొడు కులను, పాత స్టాక్‌ను దృష్టిలో పెట్టుకొని కొనుగోలు చేస్తున్నారు. గత సంవత్సరం కంటే తక్కువ ధరకు పసుపు కొనుగోలు చేస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతు న్నారు. భారీగా పసుపు వచ్చిన ధర మాత్రం మారడంలేదు. పసుపునకు మద్దతు ధర కల్పిస్తాం అని ఏళ్ల తరబడి వాగ్దానాలు చేస్తున్నా ధరలు మాత్రం రావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ధర నిర్ణయిస్తే తమకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు. ఈ అయిదేళ్లలో పసుపు ధర భారీగా తగ్గింది. కూలీలు, ధరలు, ఎరువులు, ఇతర రసాయనాల ధరలు పెరిగాయి. రైతులకు మ్యాచింగ్ గ్రాంట్‌లాగా నిధులను విడుదల చేసి పసుపు రైతులకు ఇవ్వాలని కోరుతున్నారు.

# పాడిపశువులకు దాణా కొరత

- ఎండుగడ్డి కోసం ఎదురుచూపు

**చిత్తూరు,మార్చి7( వెలుతురు):**



పాలఉత్పత్తిలో జిల్లా దేశంలోనే ప్రథమస్థానంలో వుంది. అయితే దానికి తగ్గట్టుగా పాడి పశువులకు పశుగ్రాసం అందడం ఇబ్బందిగా ఉంది. జిల్లాలో పాడి రైతుకు అప్పుడే కష్టకాలం మొదలైంది. మార్చి ప్రారంభంలోనే ఎండుగడ్డికి కొరత ఏర్పడడంతో నాలుగైదు నెలల పరిస్థితి ఎలా ఉంటుందో అని పాడిరైతులకు ఆందోళన కల్గిస్తోంది. మార్చి నుంచి జూన్ వరకు ఉష్ణోగ్రతలు అధికంగా ఉండడంతో ఎండుగడ్డి కూడా దొరకని పరిస్థితి ఎదురవుతుంటుంది. రానున్న 90 రోజులకు అంటే మార్చి నుంచి మే నెలాఖరు వరకు పశుగ్రాసం అవసరం. పశుగ్రాసం కొరత తీర్చడానికిగాను రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది అమలు చేసిన పథకాలన్నీ ప్రస్తుతం అమలులో వున్నా నామమాత్రంగానే కొనసాగుతునాయి. పడమటి మండలాల్లో పశుగ్రాసం కొరత తీవ్రంగా వుంది. దాంతో తూర్పు ప్రాంతానికి చెందిన శ్రీకాళహస్తి, ఏర్పేడు, బీఎన్‌కండ్రిగ, వరదయ్యపాళెం తదితర మండలాలనుంచి ఎండుగడ్డిని లారీలు, ట్రాక్టర్లలో తెచ్చుకుంటున్నారు. అక్కడి వ్యాపారులు పడమటి మండలాలకు తీసుకొచ్చి ఒక ట్రాక్టరు ఎండుగడ్డి అమ్ముకుంటున్నారు. జిల్లాలో పశుగ్రాసం కొరతను తీర్చేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారు. జిల్లాలో పశువులకు అవసరమైన వరిగడ్డి, పచ్చిగడ్డికి ప్రత్యామ్నాయంగా పాతరగడ్డి, దాణామృతం రాయితీపై పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# పేదరికం లేని సమాజ నిర్మాణం లక్ష్యం

- పి4 సర్వేకు ప్రభుత్వం నిర్ణయం
- అట్టడుగున ఉన్న కుటుంబాలను గుర్తించే చర్యలు
- సర్వేపై కార్యాచరణకు ఆదేశించిన కలెక్టర్



**విజయవాడ,మార్చి7( వెలుతురు):**
పేదరికం లేని సమాజ నిర్మాణం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్‌షిప్ సర్వేకు రూపకల్పన చేయడం జరిగింది.. ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా సర్వే జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. పేదరికాన్ని దూరం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికాయుతంగా చేపడుతున్న కార్యక్రమాలకు అదనంగా సామాజికంగా, ఆర్థికంగా పైన ఉన్న కుటుంబాలు సామాజిక బాధ్యతగా అట్టడుగున ఉన్న కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా ప్రోత్సహించడం పీ4 విధానం లక్ష్యమని వివరించారు. పేదల అవసరాలను గుర్తించి.. వారి సమగ్రాభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టుల రూపకల్పనకు ఈ సర్వే దోహదం చేస్తుందని.. కుటుంబాలు ప్రస్తుతం అందుకుంటున్న పథకాలపై ఈ సర్వే ఎలాంటి ప్రభావం చూపదని స్పష్టం చేశారు. సర్వే ద్వారా సేకరించిన డేటా ఆధారంగా ఇంటి అవసరాలకు అనుగుణంగా సమర్ధవంతమైన ప్రణాళికల రూపకల్పనకు వీలవుతుందన్నారు. ఈ సమాచారాన్ని కుటుంబాలకు వివరించి.. కుటుంబ వివరాలతో పాటు వివిధ సామాజిక, ఆర్థిక పరామితుల కచ్చితమైన సమాచారాన్ని యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కుటుంబాలకు ఏవైనా అపోహలు ఉంటే తొలగించి, సర్వేను పది రోజుల్లో పూర్తిచేయాల్సి ఉంటుందన్నారు. అన్ని సమన్వయ శాఖల సమష్టి భాగస్వామ్యంతో సర్వేను విజయవంతంగా పూర్తిచేసేందుకు క్షేత్రస్థాయి అధికారులు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.రెండురోజుల పాటు మాస్టర్ ట్రైనర్లుగా ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు తమ పరిధిలోని గ్రామ లేదా వార్డు సచివాలయ సిబ్బందికి సర్వేపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. టెక్ మాడ్యూల్‌తో పాటు సర్వే విధానాన్ని క్షుణ్నంగా వివరించాలన్నారు. ఇదిలావుంటే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలోని అన్ని మండలాల్లో, గ్రామాల్లో వేతనదారులకు పని కల్పించడంలోనూ, దినసరి వేతనం రూ. 300 వచ్చేలా చూడటంలోనూ నిర్దేశిరచిన లక్ష్యాలను తప్పనిసరిగా చేరుకోవాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరుతెన్నులతో పాటు సగటు రోజువారీ వేతనాలు, గ్రామాల వారీగా వేతనదారుల హాజరు, వారికి అందుతున్న వేతనం తదితరాల్లో పురోగతిని సమీక్షించారు. సగటు వేతనం విషయంలో పరిస్థితి మెరుగుపడిందని.. వీలైనంత ఎక్కువ మందికి పని కల్పించడంలో పురోగతి చూపాలన్నారు. రోజుకు సగటున రూ. 300 పొందే హక్కు వేతనదారులకు ఉందని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. వీలైనంత ఎక్కువ మందికి పని కల్పించాలని, పథకం కింద చేపట్టేందుకు గ్రామాభివృద్ధి, వ్యక్తిగత, సామాజిక పనులను గుర్తించాలని సూచించారు. వేసవి నేపథ్యంలో ఉదయాన్నే పనులు ప్రారంభమయ్యేలా చూడాలని.. వేతనదారులకు తాగునీరు అందుబాటులో ఉంచేలా చూడాలని ఆదేశించారు. ఉపాధి పనులపై ప్రతివారం జిల్లాస్థాయిలో సమీక్ష చేస్తున్నామని.. ఇదేవిధంగా ఎంపీడీవోలు మండలస్థాయిలో సమావేశాలు నిర్వహించాలని, క్షేత్రస్థాయి సిబ్బందికి దిశానిర్దేశం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. వారికిమజ్జిగను కూడా సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో వేసవి కార్యాచరణపై క్షేత్రస్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు తమ కార్యాలయ సిబ్బందితో పాటు సందర్శకులకు వేసవి కార్యాచరణలో భాగంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. వడదెబ్బ తగిలే పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని.. ఈ విషయమై ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు ప్రత్యేకంగా దృష్టిసారించాలని ఆదేశించారు. చలివేంద్రాల కార్యకలాపాలను నిరంతరం సమీక్షించాలని, ఒక్క మనుషులకే కాదు.. పశుపక్ష్యాదులకూ తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. బస్టాండ్లు, ఆసుపత్రులు, రహదారుల కూడళ్లు తదితరాల వద్ద తప్పనిసరిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇప్పటినుంచే గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. వడదెబ్బ చికిత్సలకు సంబంధించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.

# నెల్లూరు జిల్లాలో వేడెక్కిన రాజకీయం

- కాకాణి భూ అక్రమాలపై సిట్ విచారణ
- గ్రావెల్ తవ్వకాలతో కోట్లు వెనకేసుకున్నట్లు ఆరోపణలు





**నెల్లూరు,మార్చి7( వెలుతురు):**
వైసీపీ హయాంలో జరిగిన భారీ కుంభకోణం బయట పడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత జగన్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అక్రమాలపై దృష్టి పెట్టింది. బాధితులు కూడా పెద్దఎత్తున ప్రభుత్వానికి ఫిర్యాదులు చేస్తున్నారు.ఇప్పటికే పదిమంది అధికారులతో సిట్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. పర్యవేక్షణాధికారిగా బాపట్ల ఎస్పీ, పరిశోధనాధికారిగా బాపట్ల డీఎస్పీ రెండు రోజులుగా ముమ్మర విచారణ జరుపుతున్నారు. గ్రావెల్ అక్రమాలపై పెద్ద ఎత్తున పోరాటం చేసిన మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. టీడీపీ నేతలపై కాకాణి గోవర్ధన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టించారనే ఆరోపణలు ఉన్నాయి. సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి భారీ భూదందాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. కాకాణి అక్రమ భాగోతాలు బయటకు వస్తున్నాయి. రూ.230కోట్ల విలువ చేసే పేదల భూములను తన అల్లుడు కంపెనీకి అప్పనంగ దోచిపెట్టినట్లు కాకాణిపై ఆరోపణలు వచ్చాయి. రామదాసుకండ్రిగ ప్రాంతంలో పోర్టు రోడ్డుకు ఆనుకుని ఉన్న భూములను కాజేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనికితోడు స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఒక్కో అవినీతి వ్యవహారాన్ని బయటకు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. రైతులను బెదిరించి, భయపెట్టి ఎకరా భూమి రూ.15,62,142లు చెల్లించినట్లు కాకాణిపై ఆరోపణలు వచ్చాయి. ఎన్నికల నోటిఫికేషన్‌కు ఒక్కరోజు ముందు కాకణి అల్లుడి డొల్లకంపెనీకి భూములను గత జగన్ ప్రభుత్వం అప్పగించింది. 2024 మార్చి నెల 16న ఎన్నికల నోటిఫికేషన్‌ను ఈసీ ఇచ్చిన విషయం తెలిసిందే. మార్చి నెల 15న భూములు అప్పగిస్తూ ప్రొవిజనల్ అలాట్‌మెంట్‌ను ఏపీఐఐసీ ఆర్డర్ మంజూరు చేసింది. భూముల అప్పగింతకు కాకాణి, వైసీపీ పెద్దలు, ఏపీఐఐసీ ఉన్నతాధికారులు చక్రం తిప్పారు. డొల్ల కంపెనీలో రాత్రికి రాత్రే కాకాణి అల్లుడు మన్నెం గోపాలకృష్ణారెడ్డికి సీఈఓ పదవి అప్పగించారు. కాకాణి భూ కుంభకోణాలపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించడంతో ఇప్పుడు ఒక్కోటి బయటకు వస్తున్నాయి. పెట్టింది. ఈ విషయంపై విచారణ జరిపించి, న్యాయం చేయాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ వ్యవహారంతో నెల్లూరు జిల్లా రాజకీయం ఒక్కసారిగావేడెక్కింది. వైసీపీ హయాంలో మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి ఓ వెలుగు వెలుగొందారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో వారెవరికీ నిద్ర కూడా పట్టడం లేదట.
మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఆయన అనుచరులకు ఇప్పుడు ఫోర్జరీ ఉచ్చు బిగుస్తోంది. జగన్ జమానాలో పెద్ద ఎత్తున గ్రావెల్ దందా. కాకాణి అండతో గ్రావెల్ మాఫియా రెచ్చిపోయిందన్న ఆరోపణలు ఉన్నాయి. సర్వేపల్లి రిజర్వాయర్‌తో సహా చెరువుల్లో పెద్ద ఎత్తున గ్రావెల్ అక్రమ తవ్వకాలు చేపట్టి రూ.వందల కోట్లలో స్వాహా చేశారు. అలాగే ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి సంతకం ఫోర్జరీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మాగుంట పేరుతోనూ అక్రమ అనుమతులు తీసుకోవడంతో అప్పట్లోనే కాకాణి అనుచరులపై కేసులు నమోదయ్యాయి.

# బంగారం..బంగారమవుతోంది

- అందనంతగా రోజురోజుకూ పెరుగుదల
- పదిగ్రాములు లక్షకు చేరడం ఖాయమంటున్న విశ్లేషకులు
- పెళ్లిళ్ల సీజన్‌లో మరింత భారంగా ధరల పెరుగుదల

**న్యూఢిల్లీ,మార్చి7( వెలుతురు):**
బంగారం..బంగారమవుతోంది. అందనంతగా రోజురోజుకూ ధరల పెరుగుదల కలవరానికి గురిచేస్తోంది. పదిగ్రాములు లక్షకు చేరడం ఖాయమంటున్న విశ్లేషకుల మాటలతో మరింత ఆందోళన వ్యక్తం అవుతోంది. పెళ్లిళ్ల సీజన్‌లో మరింత



భారంగా ధరల పెరుగుదల సామాన్యులకు భారంగా మారింది. ఇలా బంగారం, వెండి ధరలు అడ్డూఅదుపు లేకుండా పెరుగుతున్నాయి. గత మూడు నెలల్లోనే బంగారం ధరలు అమాంతంగా పదివేలకు పైగా పెరిగాయి. దీంతో దాని దూకుడు ఎలా ఉందో గమనించవచ్చు. శుభకార్యాలు, పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో బంగారం ధరలు రోజు రోజుకు ప్రజలకు అందనంతగా పెరుగుతున్నాయి. బంగారం ధర పెరగడానికి అంతర్జాతీయ పరిణామాలు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. కాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారీఫ్‌హెచ్చరికలు, ఆర్‌బీఐ వడ్డీ రేట్ల కోత, ఫెడ్? వడ్డీ రేట్లు వంటి అంశాలు పసిడి ధరల్లో హెచ్చుతగ్గులకు కారణమవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. అయినప్పటికీ బంగారం ధర భారీగా పెరిగిన నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో బంగారు ఆభరణాలు కొనుగోలు చేయడం తప్పనిసరి అవుతోంది. ప్రధాన నగరాలలో బంగారం ధరలు ఎలా అటుఇటుగా ఒకే రేట్లను పలుకుతున్నాయి. హైదరాబాద్‌లో ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 80,660గా ఉంది. 24 క్యారెట్ల పసిడి ధర రూ. 87,990గా నమోదైంది. విజయవాడలో సైతం ఈ రేట్లే కొనసాగుతున్నాయి. విశాఖపట్నంలో కూడా ధరలు ఇలాగే ఉన్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములు రూ. 80,810 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 88,140గా ఉంది. కోల్‌కతాలో ప్రస్తుతం 22 క్యారెట్ల పసిడి ధర రూ. 80,660 పలుకుతోంది. 24 క్యారెట్ల గోల్డ్.. 87,990గా ఉంది. ముంబై, బెంగళూరు, కేరళలోనూ ఇవే రేట్లు కొనసాగుతున్నాయి. చెన్నైలో 22 క్యారెట్ల ధర 10 గ్రాములు రూ. 80,660 ఉండగా, 24 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములు రూ. 87,990గా ఉంది. అలాగే పూణెలో 22 క్యారెట్ల గోల్డ్ రూ. 80,660 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి రూ. 87,990గా నమోదైంది. అహ్మదాబాద్?లో.. 22 క్యారెట్ల ధర రూ. 80,710 కాగా.. 24 క్యారెట్ల పసిడ ధర రూ. 88,040గా కొనసాగుతోంది. భువనేశ్వర్ 22 క్యారెట్ల బంగారం ధర రూ. 80,660.. 24 క్యారెట్ల పసిడి ధర రూ. 87,990గా ఉంది. దేశంలో వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. ప్రస్తుతం కేజీ వెండి ధర రూ. 100 తగ్గి రూ. 97,900 వద్ద కొనసాగుతోంది. క్రితం రోజు ఈ ధర రూ. 98,000గా ఉండేది. కాగా.. హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ. 1,06,900గా ఉంది. కోల్‌కతాలో రూ.? 99,400, బెంగళూరులో రూ. 97,900గా ఉంది. బంగారు పదిగ్రాముల ధరల లక్షకు ఏరడం ఖాయమని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com